@vaartanews @mvnewstv
బుధవారం
23 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
సంపుటి : 02
సంచిక :82
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

# చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలి



- దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం
- దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని
- ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు
- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్

దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్ రెడ్డి దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు దళితులేనని అన్నారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు - మిగతా 10లో

# పార్లమెంట్‌లో కొత్త రికార్డు

- 40 రోజులైనా ముగియని సెషన్
- కేంద్రం ప్లాన్ ఏంటి?
- ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడ్డ లోక్‌సభ, రాజ్యసభ
- సాధారణంగా మూడు, నాలుగు రోజుల్లోనే ప్రొరోగ్ అయ్యే సమావేశం
- 40 రోజులుగా అధికారికంగా ముగింపు ప్రకటన లేకపోవడం ఇదే తొలిసారి





## ఉగ్రవాదంపై ప్రకటనలు కావు చర్యలు ముఖ్యం

- పాకిస్థాన్‌పై భారత్ కీలక వ్యాఖ్యలు
- బంగ్లాదేశ్‌తో సంబంధాలపైనా ప్రకటన
- సరిహద్దు ఉగ్రవాదానికి సంబంధించి భారత విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు

# ప్రజలకు దసరా గిఫ్ట్



- వచ్చే నెలలోనే వారికి చేతికి డబ్బులు..
- నిరుపేదలకు, ఆసరా కోరుకునే కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగ కానుక ప్రకటించింది.
- ఏళ్ల తరబడి కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరీక్షణకు తెరదించుతూ.. అక్టోబర్ నుంచే కొత్త పింఛన్ల పంపిణీకి పచ్చజెండా
- పండుగకు ముందే అర్హుల చేతికి సొమ్ము అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు

# రాజకీయ పోరుకు రణభేరి




- గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కసరత్తు షురూ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల
- ప్రస్తుత సభ్యులైన సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ
- అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మరో ఆసక్తికరమైన రాజకీయ పోరుకు రణభేరి మోగింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా - మిగతా 10లో




## భారత్- ఒపెక్ చమురు బంధం మరింత బలోపేతం

- ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు విజయవంతం!
- ఢిల్లీలో విజయవంతంగా ముగిసిన భారత్
- ఒపెక్ 7వ ఉన్నత స్థాయి ఇంధన చర్చలు
- చమురు మార్కెట్లో స్థిరత్వం, ఇంధన భద్రతపై సమావేశం
- పరస్పర సహకారానికి



## రామమందిరంలో 105 సార్లు విరాళాల చోరీ



## అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్‌లో భారీ వర్షం
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం పడుతోంది
- కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్, జగద్గిరిగుట్ట, సూరారం, బహదూర్‌పల్లి, దుండిగల్‌లో వర్షం కురుస్తోంది
- హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు.

హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కాప్రా, బోయిన్‌పల్లి, గాంధీనగర్, దుండిగల్, రామనగర్, అంబర్?పేట, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ఎస్ఆర్‌నగర్, బోరబండ, కోఠి, లక్డీకపూల్, సైదాబాద్, ఐఎస్‌సదన్, మదనపేట్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, చంపాపేట్, సంతోష్‌నగర్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై నీరు చేరింది. రహదారులపైకి నీరు చేరడంతో మాదాపూర్, టోలీచౌక్ - మిగతా 10లో

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు



- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో రాష్ట్ర చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించాలి
- కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయ శిల్పకళను స్ఫూర్తిగా తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని శాఖల సమన్వయంతో విమానాశ్రయాల మౌలిక సదుపాయాల

హైదరాబాద్

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో తెలంగాణ సంస్కృతి, చరిత్ర, శిల్పకళ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి వంటి చారిత్రక కట్టడాల శిల్ప, వాస్తు కళను పరిశీలించి, వాటి స్ఫూర్తితో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వరంగల్ విమానాశ్రయం డిజైన్ కాకతీయ చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలన్న అభిప్రాయాన్ని సీఎం గతంలోనూ వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహాల మళ్లింపు, రహదారుల మార్పు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగునీటి సరఫరా పైప్‌లైన్ల మార్పు తదితర అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. - మిగతా 10లో

## సంపాదకీయం


## ఇమేజ్ దిగజార్చుకుంటున్న

# రాహుల్

ఇండియా కూటమి పార్టీల నుంచే పూర్తిస్థాయిలో ప్రధానమంత్రి అభ్యర్థిగా ఆమోదం పొందలేక తంటాలు పడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తన చేష్టల ద్వారా ఇమేజ్‌ను మరింత దిగజార్చుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లో ఛాత్రోంకి గూంజ్ పేరుతో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్లోని ఇండోర్‌లో నిర్వహించిన ఛాత్రోన్ కీ గూంజ్ యువజన సదస్సులో పాల్గొనడం రాజకీయంగా తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతో పాటు పాల్గొన్న స్టాండప్ కమెడియన్ పుల్కిత్ మాని , ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానాలు, ఆయన మాట్లాడే శైలిని అనుకరిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యంగ్య ప్రదర్శనలో ప్రధాని మోదీ దివంగత తల్లిని ఉద్దేశించి చేసిన కొన్ని వ్యాఖ్యల పట్ల రాహుల్ గాంధీ స్టేజ్‌పైనే బిగ్గరగా నవ్వుతూ కనిపించడం వివాదానికి అసలు కారణమైంది. ఈ ఘటనపై భారతీయ జనతా పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. రాజకీయాల్లోకి తల్లులను లాగడం, వయోవృద్ధులైన మహిళలను కించపరిచేలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని బీజేపీ నేతలు విమర్శించారు. కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందిస్తూ.. ప్రధాని మోదీ తల్లిపై పరోక్షంగా జోకులు పేలుస్తుంటే రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా నవ్వడం ఆయన నైతిక దివాలాకోరుతనానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రధాని మోదీ వృద్ధులను గౌరవిస్తూ సంప్రదాయాలను పాటిస్తుంటే, మరోవైపు రాహుల్ గాంధీ మాత్రం అటువంటి అగౌరవాన్ని ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో కుటుంబ రాజకీయాలు, వ్యక్తిగత దూషణలు సాధారణమైపోతున్నాయనే విమర్శల మధ్య, ఈ ఉదంతం మరోసారి అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని తారాస్థాయికి చేర్చింది. రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా ఉండాలి కానీ, ఒక వ్యక్తి కుటుంబ సభ్యులను, ముఖ్యంగా దివంగత తల్లులను లక్ష్యంగా చేసుకుని అగౌరవపరచడం భారతీయ సంస్కృతికి విరుద్ధమని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరహా ధోరణి ప్రజాస్వామ్య విలువలను దిగజార్చేలా ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం క్షమాపణ చెప్పాలని సోషల్ మీడియాలో డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి ఓ స్టాండప్ కమెడియన్‌తో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోదీని, చనిపోయిన ఆయన మాతృమూర్తిని అలాగే వృద్ధులను కించపరిచేలా ఒక వివాదాస్పద స్కిట్‌ను ఆయన ప్రోత్సహించడం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. మిలియన్ల మంది ఈ వీడియోను వీక్షించారు. అది గొప్పగాకాంగ్రెస్ చెప్పుకుంటోంది. కానీ ఒక ప్రధానమంత్రి పదవిని ఆశిస్తున్న జాతీయ స్థాయి నాయకుడు ఈ స్థాయికి దిగజారి ప్రవర్తించడం మాత్రం ప్రజల మనసుల్లో ముద్రపడిపోతుంది. కాంగ్రెస్ శ్రేణులు దీన్ని ఏదో మాస్ అప్పీల్‌గా భావించి రాహుల్ గాంధీని తెగ పొగిడేస్తున్నారు. కానీ, రాజకీయం కోణంలో ఇది పూర్తిగా నిస్సిగ్గుగా సాగే దిగజారుడు ప్రవర్తనే అవుతుంది. ప్రత్యర్థి పార్టీ విధానాలను, పరిపాలనను సైద్ధాంతికంగా లేదా ప్రజా సమస్యల ఆధారంగా ఎండగట్టాల్సింది పోయి, వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ విలువలను పూర్తిగా దిగజార్చడమే. కేవలం చప్పట్లు, ఈలల కోసం దేశ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని, కుటుంబ నేపథ్యాన్ని కించపరిచేలా వ్యవహరించడం రాహుల్ రాజకీయ పరిణతిలేమికి అద్దం పడుతోంది. ఈ చౌకబారు ప్రచారం స్వల్పకాలికంగా సోషల్ మీడియాలో హడావుడి చేసినప్పటికీ, దీర్ఘకాలంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతిపక్షాలు చేసే ఇలాంటి వ్యక్తిగత విమర్శలను, దూషణలను భారతీయ జనతా పార్టీ రాజకీయంగా ఎంత సమర్థంగా తనకు అనుకూలంగా మలుచుకుంటుందో గతం అనేకసార్లు నిరూపించింది. తమ అగ్రనేతను, ఆయన కుటుంబాన్ని కించపరిచిన ప్రతి అంశాన్ని బీజేపీ నాయకులు అత్యంత చురుకుగా, వ్యూహాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లి భావోద్వేగాలను రగిలిస్తారు. సామాన్యులు, ముఖ్యంగా సంప్రదాయ విలువలకు కట్టుబడే ఓటర్లు ఇలాంటి అగౌరవకరమైన రాజకీయాలను అసహ్యించుకుంటారు. దీన్ని ఆయుధంగా మలచుకునేషావో, కమలనాథులు కాంగ్రెస్ పార్టీ నైతిక దిగజారుడుతనాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి రాజకీయంగా భారీ లబ్ది పొందుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. దేశ ప్రధాని పదవికి పోటీ పడుతున్న రాహుల్ గాంధీ బాధ్యతారహితమైన వైఖరి వల్ల ఆయన ఖాతాలో మరోసారి భారీగా మైనస్ మార్కులు పడినట్లయింది. సమస్యలపై పోరాడటం మానేసి, ఇలాంటి వ్యక్తిగత దాడులు, దిగజారుడు స్కిట్‌లను ఆశ్రయించడం వల్ల ఆయన నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం మరింత సడలిపోతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండాల్సిన వ్యక్తి పద్ధతి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి చర్యలే పెను శాపంగా మారుతాయని ఎన్నో సార్లు నిరూపితమయింది. కానీ పాఠాలు మాత్రం నేర్చుకోవడం లేదు.

## గ్రామసభ హక్కు రద్దు

# గిరిజనులకు ఉరితాడే!



అటవీ ప్రాంతాల్లోని భూములను అటవీ ప్రాంతానికి సంబంధం లేని ప్రాజెక్టులను చేపట్టటానికి గ్రామసభల నుంచి అనుమతి పొందాలనే నిబంధనేదీ అటవీ హక్కుల చట్టం 2006లో లేదని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత నెల 31న వివాదాస్పద సర్క్యులర్ జారీ చేసింది. కేంద్ర విద్యుత్తు శాఖ పరిధిలోని నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ అటవీ ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులకు ఆటంకాలు లేకుండా ఈ సర్క్యులర్‌ను విద్యుత్తు శాఖకు పంపించింది. ఈ నిర్ణయం ప్రకటించడానికి ముఖ్య కారణం; అటవీ హక్కుల చట్టం కింద గ్రామసభ నుంచి 100% ఆమోదం అనే 'కీలకమైన అడ్డంకి' కారణంగా అటవీ ప్రాంతాల్లో నెలకొల్పే పలు ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నది. అంతేకాకుండా ఇటువంటి విషయాలు తమ మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాబోవని కూడా స్పష్టం చేసింది.

నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ అటవీ ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టుల మీద పార్లమెంటరీ స్థాయీ సంఘం అదే నెల 3న ఇచ్చిన నివేదిక ఈ నిర్ణయం తీసుకోవడానికి ముఖ్య కారణం. ఆ నివేదికలో..నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అటవీ అనుమతి పొందటానికి సగటున 106 నెలల సమయం పడుతుంది. అయితే, ఆయా ప్రాజెక్టులకు అవసరమైన అటవీ భూమి మళ్లింపునకు సంబంధిత గ్రామసభలన్నీ అంగీకరించాలనే నిబంధన 'అత్యంత కీలకమైన అడ్డంకిగా' మారిందని పేర్కొన్నది. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులకు ప్రభావిత గ్రామసభల్లో 70–75% సమ్మతి సరిపోతుందని తెలిపింది. గ్రామసభ నుంచి 100% సమ్మతి అవసరమనేది మంచి ఉద్దేశంతో కూడుకున్నప్పటికీ, ఆచరణలో ఇది కష్టంగా మారిందని, ఈ నిబంధన ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభావితం చేస్తుందని ఆ నివేదికలో పేర్కొన్నది. ప్రభావిత గ్రామాల్లో 70–75% సమ్మతి ఉంటే సరిపోతుందని భావించే నిబంధన అమల్లోకి వస్తే..అది గ్రామసభలను, అక్కడి ప్రజల రాజ్యాంగ హక్కులను పరిరక్షించడానికి బదులు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను మాత్రమే కాపాడుతుంది. ప్రతి ప్రభావిత గ్రామసభ నుంచి నిరభ్యంతర ధృవీకరణ పత్రం తప్పనిసరి అని అటవీ హక్కుల చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఈ అంశం తమ పరిధిలో లేదని సదరు మంత్రిత్వ శాఖ ప్రకటించటం విచారకరం.

జల్, జంగిల్, జమీన్. ఈ మూడింటినీ కాపాడుకోవాలంటే గిరిజనుల స్వయంపాలిత హక్కుల్లో భాగంగా సాధించుకున్న గ్రామసభ ఆమోదం గిరిజనులకు జీవనాడి లాంటిది. ఈ ఆయుధాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ చర్యల్లో భాగమే గిరిజన మంత్రిత్వ శాఖ ప్రకటన.

అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవనోపాధి, సంస్కృతి, గుర్తింపు, రాజకీయ స్వయం ప్రతిపత్తికి భూమి ప్రధాన పునాదిగా ఉంటుంది. మోదీ సర్కార్ అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల్లో భాగంగా 'అటవీ పరిరక్షణ బిల్లు–2023'ను తీసుకువచ్చింది. దీని ప్రకారం దేశ సరిహద్దు రేఖ నుంచి 100 కిలోమీటర్ల వరకు ఉన్న దాదాపు 7 లక్షల చదరపు కిలోమీటర్ల భూములన్నింటినీ ఏ ఆంక్షలు లేకుండా కార్పొరేట్ కంపెనీలకు అడవులను కట్టబెడతారు. ఇంతకుముందు అడ్డుగా ఉన్న పర్యావరణ పరిరక్షణ శాఖ, వన్యప్రాణి సంరక్షణ శాఖలను నిర్వీర్యం చేసి, వాటి నుంచి ఎటువంటి అనుమతులు పొందే అవసరం లేకుండానే కార్పొరేట్లు ఇక్కడ కంపెనీలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇప్పటికే 10 కోట్ల మంది ఆదివాసీలను నేషనల్ పార్కులు, టైగర్ జోన్స్, రిజర్వ్ ఫారెస్ట్‌లు, మైనింగ్ లీజులు, సౌర విద్యుత్తు పేరిట అడవి నుంచి తరిమివేసే చర్యలు మొదలయ్యాయి. ఇప్పటికే గనులను తవ్వి తీయడం నెపంతో కార్పొరేట్ కంపెనీలు అడవులను నరికివేయడం వల్ల వాతావరణ మార్పులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి

గతంలో ఎన్నడూ లేనంతగా అకాల వర్షాలు, వరదలు, విపరీతమైన వేడి వంటి వాటితో ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొన్నది. ఇప్పుడు దేశమంతా కోడై కూస్తున్న ఎల్ నినో ప్రభావం ఈ చర్యల నుంచి పుట్టుకొచ్చిందే! అటవీ సంపదతో పాటు, మనకు అపారంగా ఉన్న సహజ వనరులను వికసిత్ భారత్ పేరుతో ఆఖరికి చట్టాలను కూడా మార్చేసి బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న ఫలితంగానే ఈ పరిస్థితి దాపురించింది.

అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు గ్రామసభల అనుమతి అవసరం లేదనే నిర్ణయం గిరిజన ప్రజానీకాన్ని కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు బలిపశువులుగా చేసే ప్రమాదం ముంచుకొస్తున్నది. ఇందుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా గిరిజన సంఘాలు ఒక తాటి మీదకు వచ్చి సమైక్య ఆందోళనలు సాగిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో జంతువులు, వైవిధ్య భరిత వాతావరణం, సంప్రదాయిక అటవీ సంపదను విచ్ఛిన్నకర శక్తుల నుంచి కాపాడేందుకు, గిరిజన ప్రజానీకానికి రాజ్యాంగం ప్రసాదించిన గ్రామసభల అనుమతి హక్కును రక్షించేందుకు అన్ని గిరిజన సంఘాలు సమైక్యంగా పోరాటం సాగించాలి. వీరి పోరాటానికి హక్కుల సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు చేదోడు వాదోడుగా నిలబడాలి. గిరిజన ప్రజానీకానికి ఉరితాడుగా మారబోతున్న సర్క్యులర్‌ను బేషరతుగా ఉపసంహరించుకునే వరకు రాజీలేని పోరాటం సాగించాలి.

# ఇదా 'సర్' నిర్వాకం!



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితా సవరణలో చోటుచేసుకుంటున్న చిత్ర విచిత్ర విన్యాసాలు బయటపడుతూనే ఉన్నాయి. బిహార్‌లోనో, బెంగాల్‌లోనో, మరోచోటనో కష్టాలు పడటం సామాన్యుల వంతయింది. ప్రముఖులకు ఆ తాకిడి పెద్దగా లేదు. కానీ ఢిల్లీలో ఉంటూ రాజ్యంలోని వివిధ వ్యవస్థల్లో కీలకపాత్ర పోషించిన, పోషిస్తున్న వారికి కూడా చుక్కలు చూపించగలమని ఎన్నికల సంఘం (ఈసీ) రుజువు చేసింది. మాజీ ప్రధాని ఎల్.కె. అద్వాణీ, ఆయన కుమార్తె, కోడలు, విదేశాంగ మంత్రి జైశంకర్, కాగ్ చీఫ్ కె. సంజయ్‌మూర్తి, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు డీవై చంద్రచూడ్, బీఆర్ గవాయ్, మాజీ ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్, సైనిక దళాల మాజీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీ, సెబీ చీఫ్ తుహిన్‌కాంత పాండేలకు నోటీసుల జారీ వైనం మీడియాలో మోతమోగుతోంది.

ఆఖరికి ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎస్ ఎస్ సంధూ పేరు కూడా ఉందంటే ఈ ప్రక్రియ ఎంత దివ్యంగా సాగుతోందో అర్థమవుతుంది. వీరిలో 2002 నాటి సర్‌తో 'మ్యాపింగ్' కాలేదని కొందరికీ, పేర్లలో 'తార్కిక వ్యత్యాసాలున్నా'యని మరికొందరికీ, మీకూ... మీ తండ్రికీ/తాతకూ మధ్య వయో భేదం 'తక్కువుంద'ని ఇంకొందరికీ వర్తమానం పంపారు. సంధూ పేరును ఇప్పటికే చేర్చామని ఈసీ వివరణనిచ్చింది. ఆమధ్య భారతరత్న ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావుకు సైతం తాఖీదు వచ్చిందని మీడియాలో ప్రముఖంగా రాగా, ఆయన పేరు అప్పటికే జాబితాలో చేర్చామని ఈసీ ఆదరాబాదరాగా జవాబిచ్చింది. మొన్న ఆగస్టు 31న ఢిల్లీకి సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన మూడు వారాలకు తాజా తాఖీదులు జారీ అయ్యాయి.

నోటీసులు అందుకున్న వారందరికీ ఆన్‌లైన్‌లో తప్పులు సరిచేసుకునే అవకాశా లిస్తున్నామని ఈసీ చెబుతోంది. వాదన వినిపించుకునే అవకాశం ఇచ్చి మాట్లాడాకగానీ ఎవరి పేరూ తొలగించబోమని కూడా ఎంతో పెద్ద మనసుతో చెబుతోంది. మెచ్చుకోదగ్గ విషయమే. కానీ కాస్త బుర్ర పెట్టి ఆలోచిస్తే ఇంత పనికిమాలిన ప్రక్రియను కోట్లాది రూపాయలు వ్యయంచేసి, ఎందుకు అమలు చేస్తున్నట్టన్న సందేహం సంస్థ సారథులకే తడుతుంది. ప్రముఖులకు ఏమైనా జరిగితే 'అయ్యో... ఇదేం చోద్యమ'నేవారు చాలా మందే ఉంటారు. మీడియాలో కావలసినంత రచ్చ జరుగుతుంది. కనుక డాక్టర్ సంధూ మాదిరే వీరిలో అందరికందరూ తుది జాబితాకెక్కుతారు. అందులో పెద్ద ఆశ్చర్యమేమీ లేదు. మరి సామాన్యుడి గతేమిటి? సర్‌లో చోటు దొరక్కపోతే ఓటు కోల్పోవడం ఒక్కటే సమస్య కాదు. ఏదో ఒకరోజు మీరు ఈ దేశ పౌరులు కాదని అలాంటి వారందరూ వర్తమానం అందుకునే ప్రమాదం లేకపోలేదు.

పింఛన్ అందుకునే వారికి ప్రతియేటా ఒక తప్పనిసరి తంతు సాగుతుంటుంది. 'లైఫ్ సర్టిఫికెట్' పేరుతో ఎవరికి వారు తాము బతికేవున్నట్టు ధ్రువీకరణ పత్రం సమర్పిస్తేనే తదుపరి నెల పింఛన్ అందుతుంది. అంటే ఏడాదిలో మిగతా 364 రోజులూ ఆ పేరుతో ఎవరు తీసుకున్నా పట్టించుకోరు. ఆ ఒక్కరోజూ మాత్రం 'నిరూపించు కోవాలి'. సర్ ప్రక్రియ అందుకు భిన్నమేమీ కాదు. ఇంతకూ గతంలో ఉన్నత పదవుల్లో పనిచేసి నిష్క్రమించినవారికీ, ఆ పదవుల్లో కొనసాగుతున్నవారికీ ఈసీ నోటీసులిచ్చి అడగటం, ఆపై ఆ సంగతి మీడియాలో ప్రముఖంగా వచ్చేలా చూడటంలోని మర్మమేమిటి? 'మేం నిష్పాక్షికంగా ఉంటున్నాం. సాధారణ పౌరులైనా, మరొకరైనా మాకొకటే' అని ప్రకటించుకోవటమేనా? ఆ మాటేమోగానీ సర్ ప్రక్రియ ప్రహసనం గమనించి, ఇందుకా కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నారన్న ప్రశ్న అయితే సాధారణ పౌరుల్లో తలెత్తుతుంది. ఢిల్లీ వరకూ చూసినా అక్కడ గత జాబితాలోని 33 శాతంమంది పేర్లు గల్లంతయ్యాయి.

ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతరచోట్లా 2024 నాటి ఎన్నికల్లో ఈవీఎంల లీలల గురించి వైఎస్సార్ కాంగ్రెస్ నేతలూ, మేధావులూ ప్రశ్నిస్తున్నా గంభీర మౌన ముద్ర దాలుస్తూ, తప్పించుకు తిరుగుతున్న ఈసీ... ఈ దేవతా వస్త్రాల నేత పనిలో ఎందుకంత బిజీగా ఉంటున్నది? ఈసీ సారథులే చెప్పాలి. సర్ ప్రక్రియలో నిండా మునిగి, ఆ సంస్థ తన ఇతరేతర కర్తవ్యాల సంగతి ఎటూ వదిలేసింది. కనీసం ప్రజలకైనా వేరే పనులుంటాయని తోచొద్దా?

# కెప్టెన్ వీర రాజా రెడ్డి స్ఫూర్తితో యువత దేశ సేవకు కృషి చేయాలి:

**- హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**

**హబ్సిగూడ, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):**

జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరిలో ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమరణం పొందిన భారత సైనిక అధికారి స్వర్గీయ కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 49వ జయంతి సందర్భంగా హబ్సీగూడలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి తదితరులు కెప్టెన్ వీర రాజా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, హబ్సీగూడకు చెందిన కెప్టెన్ వీర రాజా రెడ్డి దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కెప్టెన్ వీర రాజా రెడ్డి స్ఫూర్తితో యువత దేశ సేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కెప్టెన్ వీర రాజా రెడ్డి త్యాగాన్ని గౌరవిస్తూ ఇండియన్



ఆర్మీ నార్తర్న్ కమాండ్ 'ధృవ' స్మృతి చిహ్నంపై ఆయన పేరును లిఖించిందని తెలిపారు. అలాగే హబ్సీగూడలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆయన పేరుతో 'వీరా రెడ్డి మార్గ్'గా నామకరణం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన జయంతి సందర్భంగా దేశానికి చేసిన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు, డీసీసీ ఉపాధ్యక్షుడు బొప్పనపల్లి సుధాకర్



రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రొండ్ల దామోదర్ రెడ్డి, హబ్సీగూడ వాసులు మల్లా రెడ్డి, శిరీష్ రెడ్డి, అజిత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, యాదవ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు, కెప్టెన్ వీర రాజా రెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత మురళీకృష్ణ ముదిరాజ్, గుండు రాజన్న, వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మసాయినగర్‌లో త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**- కాలనీవాసుల సమస్యను ఎంఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):**

ఉప్పల్ డివిజన్ పరిధిలోని హన్మసాయినగర్‌లో నెలకొన్న రోడ్డు సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కాలనీలో కొంతకాలంగా రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు ఈ సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రజిత పరమేశ్వర్ రెడ్డి వారితో కలిసి హన్మసాయినగర్‌లో పర్యటించి రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సమస్యను ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, హన్మసాయినగర్‌లో తక్షణమే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.



ఈ విషయంపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకల సమస్యలు తొలగిపోతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ లక్ష్మారెడ్డి, దాడి నరసింహారెడ్డి, షామీర్‌పేట హనుమంత్ రెడ్డి, పూజల లక్ష్మణ్, కట్ట కిష్టారెడ్డి, కంచమీద శీను, అన్వర్



పాషా, మంద మురళీకృష్ణ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, నరసింహ, కట్ట వెంకటరెడ్డి, మంద సుమన్ కృష్ణారెడ్డి, బుడిగె మల్లేష్, వెంకటేష్, గణేష్, శివారెడ్డి, జాంగిర్ గౌడ్, శేఖర్, గౌస్, ఫకీర్, చిన్న, పవన్, శ్రీశైలం, రాము, సురేష్, చారి, కరుణాకర్ రెడ్డి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# నగరంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్

**(మన మీ వార్త న్యూస్) సెప్టెంబర్ 22, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

నగరంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నట్లు సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

24వ తేదీ నుంచి..

నిమజ్జనం సందర్భంగా ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 26వ తేదీ ఉదయం 11గంటల వరకు ట్రాఫిక్? డైవర్షన్? అమలులో ఉంటుందని సీపీ తెలియజేశారు. హైదరాబాదు నుండి నిజామాబాద్ వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు మాధవ నగర్ బైపాస్, కంఠేశ్వర్ బైపాస్, రైల్వే అండర్ పాస్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ గుండా ఆర్టీసీ బస్టాండ్ చేరుకోవాల్సి ఉంటుంది. అలాగే బోధన్ వెళ్లే, వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు అర్సపల్లి చౌరస్తాలో ఎడమవైపు తిరిగి, బైపాస్ గుండా ప్రయాణిస్తూ కొత్త కలెక్టరేట్, కంఠేశ్వర్ బైపాస్, రైల్వే అండర్ పాస్, ఎన్టీఆర్ చౌరస్తా నుండి బస్టాండ్ చేరుకోవాలి. తిరిగి ఇదే దారిలో బోధన్?కు వెళ్లాలి.

**ఆర్మూర్ కు వెళ్లే వాహనాలు..**

ఆర్మూర్ వైపు నుండి నిజామాబాద్ బస్టాండ్, ఇతర ప్రాంతాలకు వచ్చీవెళ్లే వాహనాలు కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి నేరుగా రైల్వే అండర్ పాస్, ఎన్టీఆర్ 'టీ' జంక్షన్ వద్ద కుడి వైపుకు తిరిగి, రైల్వే స్టేషన్ ముందరి నుండి బస్టాండ్ చేరుకోవాలి. ఇదే దారిని ఉపయోగిస్తూ ఆర్మూర్ వైపు తిరిగి వెళ్లాలని సూచించారు.

బాన్సువాడ, వర్ని వైపు నుంచి వచ్చి వెళ్లే ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు వర్ని చౌరస్తా వరకు చేరుకొని అక్కడి నుండి కుడి వైపుకు తిరిగి ఆర్ఆర్ చౌరస్తా గుండా పులాంగ్ చౌరస్తా, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా, కోర్ట్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ ముందర నుండి బస్టాండ్ చేరుకోవాల్సి ఉంటుంది.

**భారీ వాహనాలకు అనుమతి లేదు..**

భారీ వాహనాలు భారీ వాహనాలు ఎట్టి పరిస్థితిలో 24వ తేదీ ఉదయం 11 గంటల నుండి 26వ తేదీ ఉదయం 11 గంటల వరకు నగరంలో ప్రవేశించరాదని



సీపీ తెలిపారు. కంఠేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఎత్తు ముఖ్యంగా రైల్వే అండర్ పాస్ యొక్క ఎత్తు రోడ్డు నుండి 13 ఫీట్లు ఉన్నందున, ఇట్టి విషయాన్ని గమనించి '13 ఫీట్ల లోపల' ఉండే గణపతి విగ్రహాలు మాత్రమే కంఠేశ్వర్ రైల్వే అండర్ పాస్ ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా 13 ఫీట్లు మించిన గణపతి విగ్రహాలు శోభాయాత్ర అనగా రథము వెళ్ళిన తరువాత రైల్వే ఫ్లైఓవర్?ను ఉపయోగించుకొని వెళ్లాలని సూచించారు.

# బిక్షాటన రహిత నగరంగా వరంగల్‌ను తీర్చిదిద్దాలి

**- భీమారంలోని పునరావాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ వెంకన్న**

**మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వరంగల్ నగరాన్ని బిక్షాటన రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ చేపట్టాలని బల్దియా కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.

రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో బిక్షాటనకు పాల్పడుతున్న వారిని గుర్తించి, వారికి అవసరమైన సంరక్షణతో పాటు గౌరవప్రదమైన జీవనానికి మార్గం చూపాలని సూచించారు. మంగళవారం హన్మకొండ పరిధిలోని భీమారంలో మినిస్ట్రీ ఫర్ సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్, జిడబ్ల్యుఎంసి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ పునరావాస కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో బిక్షాటన నుంచి పునరావాసం పొందుతున్న వారికి కల్పిస్తున్న వసతి, భోజనం, వైద్య సేవలు తదితర సౌకర్యాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచించిన నావీ×ాజు (సపోర్ట్ ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిజువల్ ఫర్ లైవ్లీ హుడ్ అండ్ ఎంటర్ప్రైజ్) కార్యక్రమంలో భాగంగా బిక్షాటన చేసేవారిని గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందిస్తూ పునరావాసం కల్పించాల్సి ఉందన్నారు. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో



బిక్షాటన చేయకుండా, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వారిని తరలించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి వసతి, పోషకాహారం, వైద్య సేవలు, వ్యక్తిగత పరిశుభ్రత, కౌన్సెలింగ్, నైపుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధికి అవసరమైన సహకారం అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ తెలిపారు. కేవలం బిక్షాటనను నిరోధించడం మాత్రమే కాకుండా, సంబంధిత వ్యక్తుల పరిస్థితులను అర్థం చేసుకుని వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం పునరావాస కేంద్రం నిర్వాహకులు నిర్వహిస్తున్న రిజిస్టర్లు, లబ్ధిదారుల వివరాలను కమిషనర్ పరిశీలించారు. కేంద్రంలో ఉన్న వారికి అందుతున్న



సౌకర్యాలు, వైద్య సేవలు, భోజనం, వసతి తదితర అంశాలపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. కేంద్రం నిర్వహణలో అవసరమైన మౌలిక వసతులు, సేవల విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నగరంలో బిక్షాటన చేస్తున్న వారిని గుర్తించడం, వారి వివరాలను నమోదు చేయడం, అవసరమైన వారికి పునరావాసం కల్పించడం వంటి అంశాల్లో బల్దియా అధికారులు, పోలీసు శాఖ, మెప్మా, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.

ఈ తనిఖీలో అదనపు కమిషనర్ జోనా, మెప్మా పీడీ రాజేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డీఎంసీ రజితా రాణి, టీఎంసీలు రమేష్, వెంకట్ రెడ్డి, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అంజలి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎం ఎం సి కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి తో చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎం ఎం సి కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు, సాయి జన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే వినాయకుని నిమజ్జనం

**- మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల బ్రిడ్జి వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్ఐ ముప్పు సురేష్**



**చిట్యాల సెప్టెంబర్ 22 (మీవార్త )**

వినాయకుని నవరాత్రుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ప్రజలందరూ భక్తి, శ్రద్ధలతో వినాయకుని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాగా బుధవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎస్ఐ ముప్పు సురేష్ మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు, ప్రజలకు పలు సూచనలను చేశారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా డీజేల్ పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి గొడవలకు తావులేకుండా వినాయకుని నిమజ్జనం చేసుకోవాలన్నారు. నిమజ్జనం చేసే సందర్భంగా చిన్న పిల్లలు వాగులోకి దిగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 27న తెలంగాణ ఉద్యమ ఫారం రాష్ట్ర సదస్సు

**- ముఖ్య అతిథిగా హాజరు కావాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నెర్డం భాస్కర్ గౌడ్‌కు ఆహ్వానం**



**ఉప్పల్, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):**

తెలంగాణ ఉద్యమ ఫారం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నెర్డం భాస్కర్ గౌడ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమ ఫారం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భాస్కర్ గౌడ్‌ను కలిసి రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెర్డం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూతెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తున్న నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారులందరికీ న్యాయం జరిగేలా సత్వరమే కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఘనంగా ఆయుర్వేద వాక్

**ఆయుర్వేదం, హోమియోపతి, ఆయుష్‌పై అవగాహన కల్పించిన విద్యార్థులు**

రామంతపూర్, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):





పదకొండవ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జేఎస్‌పీఎస్‌జీహెచ్ఎంసీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆయుర్వేద వాక్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఆయుర్వేదం, హోమియోపతి, ఆయుష్ వైద్య విధానాలపై అవగాహన కల్పించే నినాదాలతో వాక్‌లో పాల్గొన్నారు. సంప్రదాయ వైద్య విధానాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానానికి ఉన్న విశిష్ట ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆయుర్వేద అభివృద్ధికి చరకుడు, శుశ్రుతుడు అందించిన సేవలను కొనియాడారు. ప్రాచీన వైద్య విజ్ఞానాన్ని నేటి తరానికి పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కృష్ణమూర్తి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి బయలుదేరే వినాయకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నాం

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**





బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):

వినాయక నిమజ్జనానికి బయలుదేరే వినాయకులకు ఎటువంటి ఆటంకం కలగకుండా బీరప్ప గడ్డ డివిజన్లో రోడ్డు మరమ్మత్తులు చేపడుతున్నట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు.

ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ డివిజన్లోని పలు రహదారుల లో పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డ రోడ్లను జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి సోమవారం జరిగిన ప్రజావాణి లో తెలపడం జరిగింది. చెప్పిన వెంటనే రోడ్డు మరమ్మతులకు రెండు లోడ్ల బిటి ఏర్పాటు చేయడం జరిగింది, దానిని బాగా దెబ్బ తిన్న ప్రధాన రహదారుల లో దగ్గరుండి పర్యవేక్షిస్తూ రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించి బీటీ ఏర్పాటు చేసిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహపురి కాలనీలో రూ.58 లక్షలతో నూతన బీటీ రోడ్డు పనులకు శ్రీకారం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):

స్నేహపురి కాలనీ మెయిన్ రోడ్డులో రూ.58 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం శ్రీకారం చుట్టారు. కాలనీ వాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహపురి కాలనీ ప్రెసిడెంట్ ఎం. భూపాల్ రెడ్డి, అడ్వైజర్ డా. కేజేఎన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి, ట్రెజరర్ బి. వెంకటస్వామి, సభ్యులు శ్రీకర్ రెడ్డి, జ్ఞానస్వరూప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, సోమశేఖర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

**- బల్దియా కమిషనర్ వెంకన్న**

**జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో సుమారుగా 19 ప్రధాన చెరువుల్లో నిమజ్జన ఏర్పాట్లు**

**ప్రధాన చెరువులతో పాటు చిన్న చెరువుల వద్దనూ ప్రత్యేక సౌకర్యాలు**

**30 క్రేన్లు, 145 మంది గజ ఈతగాళ్లు, 500 మంది సిబ్బంది అందుబాటులో**

**రోడ్ల మరమ్మతులు, బుష్ కటింగ్, పూడికతీత, గుర్రపు డెక్క తొలగింపు పూర్తి**

**పోలీసులు, వివిధ శాఖలు, గణేష్ ఉత్సవ కమిటీల సమన్వయంతో పటిష్ఠ చర్యలు**

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బల్దియా కమిషనర్ టి. వెంకన్న నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

నిమజ్జన కార్యక్రమంలో భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, భద్రత, రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జి డబ్ల్యూ ఎం సి పరిధిలో సుమారు 8 వేల విగ్రహాలను నిమజ్జనం చేయుటకు గాను హన్మకొండలోని బంధం చెరువు, సిద్దేశ్వర గుండం, కాకతీయ యూనివర్సిటీ సమీపంలోని భీమారం చెరువు, హసన్‌పర్తిలోని పెద్ద చెరువు, ఖాజీపేటలోని పరిగి కుంటతో పాటు వరంగల్‌లోని చిన్నవడ్డేపల్లి, ఉడుసుగుట్ట, రంగాసముద్రం, రంగశాయిపేట, మామునూరు బెస్తం చెరువు, గీసుకొండలోని కట్టమల్లన్న చెరువు తదితర నిమజ్జన కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు, దీనికి తోడుగా చిన్నచిన్న చెరువులలో కూడా చిన్న విగ్రహాలు వేయుటకు ఏర్పాటుచేసినట్లు కమిషనర్ తెలిపారు.



వినాయక విగ్రహాలు నిమజ్జన కేంద్రాలకు సురక్షితంగా చేరుకునేలా ప్రధాన రహదారుల్లోని గుంతలను పూడ్చడంతో పాటు, రహదారుల వెంట ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించినట్లు తెలిపారు. నిమజ్జన కేంద్రాల పరిసరాల్లో బుష్ కటింగ్, పారిశుద్ధ్య పనులు, చెరువుల్లో పూడికతీత, గుర్రపు డెక్క తొలగింపు వంటి పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

బల్ది ఆధ్వర్యంలో 500 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

నిమజ్జన సమయంలో భారీ విగ్రహాలను చెరువుల్లోకి తరలించేందుకు 30 క్రేన్లను అందుబాటులో ఉంచామని, ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా వివిధ నిమజ్జన కేంద్రాల వద్ద 145 మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచినట్లు కమిషనర్ వెల్లడించారు. భక్తులు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు, తెప్పలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ప్రత్యేక అధికారులకు బాధ్యతలు**

నిమజ్జన ఏర్పాట్లను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు బల్దియా సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్‌ను ఓవరాల్ ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు కమిషనర్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంతోష్ బాబును వరంగల్ ప్రాంతానికి, రవి కుమార్‌ను హన్మకొండ ప్రాంతానికి ఓవరాల్ ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజయ్ కుమార్‌కు అండర్ రైల్వే జోన్, ఉరుసుగుట్ట, అగర్తల చెరువుల నిమజ్జన ఏర్పాట్ల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ప్రతి నిమజ్జన కేంద్రం వద్ద డీఈ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఏఈలు, కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు ఆయా కేంద్రాల్లో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి, పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టేలా బాధ్యతలు కేటాయించినట్లు వివరించారు.

వివిధ శాఖల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు

నిమజ్జన కేంద్రాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుద్దీకరణ, ప్రధాన కూడల్లో మంచినీటి సదుపాయం, రాకపోకలు, బారికేడింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కమిషనర్ తెలిపారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు బల్దియా అధికారులు, పోలీసులు, రెవెన్యూ, మైనింగ్, రోడ్లు భవనాల, మత్స్య ఇరిగేషన్ తదితర ప్రభుత్వ శాఖలు, గణేష్ ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. నిమజ్జన కేంద్రాల్లో పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా నిర్వహించేందుకు భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు బల్దియా, పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ టి. వెంకన్న కోరారు. నిమజ్జన సమయంలో అధికారులు సూచించే భద్రతా నిబంధనలు పాటిస్తూ, ప్రజలందరూ సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వినాయక నిమజ్జనం ఎఫెక్ట్.. ముందస్తుగా పలువురి బైండోవర్

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 22, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

**- నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా పలువురిని బైండోవర్ చేశారు. ఈ మేరకు సీపీ సాయిచైతన్య ప్రకటన విడుదల చేశారు.**

**- జిల్లావ్యాప్తంగా 572 మంది బైండోవర్..**

వినాయక నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా గుర్తించి, పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సంబంధిత మండల తహశీల్దార్ల ఎదుట హాజరుపర్చి, చట్టపరమైన నిబంధనల ప్రకారం బైండోవర్ చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అల్లర్లు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.




**- కమిషనరేట్ పరిధిలో..**

నిజామాబాదు డివిజన్ వ్యాప్తంగా 280 మంది బైండోవర్ చేయగా.. ఆర్మూర్ డివిజన్ వ్యాప్తంగా 175 మందిని, బోధన్ డివిజన్ వ్యాప్తంగా 117 మందిని బైండోవర్ చేశారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, సున్నితమైన ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద**

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

బుధవారం వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఒక ప్రకటన లో పేర్కొన్నారు.



నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరిగే నిమజ్జన ఏర్పాట్లకు అధికారులను షిఫ్ట్‌ల వారీగా విధులు కేటాయించడం జరిగిందని, చిన్న వడ్డేపల్లి, కట్ట మల్లన్న చెరువు--గోర్రెకుంట, అగర్తల చెరువు, ఉర్సుగుట్ట, బెస్తం చెరువు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. అలాగే మదన్నపేట నర్సంపేట, దుగ్గొండి చెరువు, పాకాల చెరువు, కొల్లకుల చెరువు చెన్నరావుపేట, గురిజాల పెద్ద చెరువు, నల్లబెల్లి పెద్ద చెరువు, రంగాయి చెరువు, నెక్కొండ చెరువు, చంద్రుగొండ కుంట, కోనారెడ్డి ట్యాంక్ తదితర ప్రాంతాల్లోనూ అధికారులు విధులు నిర్వహించనున్నారు.



నిమజ్జన ప్రాంతాల్లో ఈతగాళ్లు, పడవలు, 108 అత్యవసర సేవలు, వైద్య బృందాలు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో క్రేన్లు, ఆపరేటర్లు, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, సివిల్ డిఫెన్స్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు.

అన్ని నిమజ్జన కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, డీజిల్, నీటి ట్యాంకర్లు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు తమకు కేటాయించిన సమయాల్లో తప్పనిసరిగా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. వరంగల్, నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు మొత్తం నిమజ్జన ఏర్పాట్లకు సూపర్‌వైజర్లుగా వ్యవహరిస్తూ అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు.

## ఖిల్లా వరంగల్ పడమరకోట కి చెందిన వివేకానంద యూత్ వారికి ద్వితీయ బహుమతి.

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్ గణపతి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ గణపతుల బహుమతి ప్రదానోత్సవం లో కిలా పడమర కోట కి చెందిన వివేకానంద యూత్ వారికి ద్వితీయ బహుమతి రావడం జరిగింది. ఈ బహుమతి మన ఖిలా వరంగల్ వినాయకుడి రావడం చాలా సంతోషకరమైన విషయం.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## ములుగు జిల్లా.పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.




పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో జిల్లా లో నిర్వహించే ప్రపంచ



పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపద పై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ, డిఐఈఓలకు సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 25 వ తేదీన వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం గొల్లల గుడి వద్ద హెరిటేజ్ వాక్ ను పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని పేర్కొన్నారు. హెరిటేజ్ వాక్ లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. 26వ తేదీన ఉదయం 8 గంటలకు తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఇంచార్జీ జిల్లా పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మ నాయక్ డీఈవో సిద్దార్థ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి రోడ్ నెం. 5లో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు -- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్





కూకట్పల్లి సెప్టెంబర్ 22 మన మీ వార్త

కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ రోడ్ నంబర్ 5 నందు వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక నాయకులు,ప్రముఖులు కొండల్ మరియు రాజి రెడ్డి,నలిని కుమార్ మరియు కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం మేరకు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రేమకుమార్ అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన (మహా అన్నదాన) కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వయంగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ: సిద్ధిబుద్ధి ప్రదాత అయిన ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన కొండల్ కి మరియు ఉత్సవ కమిటీ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, బోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్, గోపాల్ కృష్ణ, నీరజ్ కుమార్,స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్' ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానం:

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను 'అవుట్ సోర్సింగ్' ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి తేది. 22.09.2026 నుండి తేది. 26.09.2026 వరకు దరఖాస్తులు స్వీకరించబడునని ప్రాంతీయ సమన్వయకర్త నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు మహబూబాబాద్ నివాసులై ఉండవలెనని, అర్హత కలిగిన అభ్యర్థులను జిల్లా కమిటీ ద్వారా డెమో నిర్వహించి మెరిట్ లిస్టును ఆర్‌ఎల్‌సి హైదరాబాద్కు పంపబడునని అన్నారు. మహబూబాబాద్ (బాలుర) పాఠశాల, డోర్నకల్ (బాలికల) పాఠశాల, తొర్రూర్ (బాలికల) జూనియర్ కళాశాలలో గల పి.జి.టి. మ్యాథ్స్, వార్డెన్-డి.ఇ.ఓ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు తేది. 22.09.2026 నుండి 26.09.2026 వరకు అహన్ ఏజెన్సీ ఎస్.వి.ఎస్. మెడికల్ పైన, నెహ్రూ సెంటర్ దగ్గర, మహబూబాబాద్ జిల్లా నందు బయోడేటా మరియు విద్యార్హతల సర్టిఫికెట్లు నకలు కాపీలతో ఉదయం 11.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవలెనని అన్నారు. అర్హులైన వారికి డెమో మరియు ఇంటర్వ్యూ జరుపబడునని. ఈ సందర్భంగా అధికారి పేర్కొన్నారు.

# హన్మకొండ గ్రామాలలో పారదర్శకంగా భూముల రీసర్వే

## - హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హసన్ పర్తి మండలం జయగిరిలో భూముల రీసర్వే పై గ్రామసభ- పాల్గొన్న అదనపు కలెక్టర్, సర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, స్థానికులు జిల్లాలోని గ్రామాలలో చేపట్టిన భూముల రీ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో భూముల రీసర్వే పై అవగాహనకు భూములు కొలతల శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కొలతల శాఖ అధికారులు, సర్వేయర్లు భూముల రీసర్వే కి సంబంధించిన అంశాలపై గ్రామసభలో రైతులు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావులేకుండా భూముల రీ సర్వే జరుగుతుందన్నారు. భూముల రీ సర్వే చేపడుతుండగా గ్రామ రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేయర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, భూములు కొలతలు శాఖ ఏడీ నూర్ సింగ్, తహసిల్దార్ కిరణ్ కుమార్, డీఏ సారంగపాణి, ఇతర అధికారులు, వార్డు సభ్యులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



**ఎంజేపీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

జయగిరి శివారులో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తనిఖీ చేశారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, మౌలిక వసతులను గురించి అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంటగదిని సందర్శించి కూరగాయలు, ఇతర నిత్యావసరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ కుమార్, గురుకుల పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామవిద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యం





- విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ ను బోధించిన కలెక్టర్
- లింగాల ఘనపురం మోడల్ పాఠశాల & జూనియర్ కళాశాల పరిశీలన

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం, జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని మోడల్ పాఠశాల & జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, జూనియర్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. మొదట ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ మొదటి, రెండో సంవత్సరం తరగతి గదులను సందర్శించి, పర్యవేక్షించారు. అలాగే 9వ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. అకాడమిక్ ఫ్రేమ్వర్క్ లో భాగంగా ఇంగ్లీష్ గ్రామర్పై విద్యార్థులను ప్రశ్నించారు. "జెష్టు ఐం ట్రీఐఎషీనీ?", "ఎశీఐఎషీనీ ఐం ఎష్టు?" అనే రెండు వాక్యాల్లో ఏది సరైనది అని అడిగి, సరైన వాక్యం "జెష్టు ఐం ట్రీఐఎషీనీ?" అని వివరించారు. అలాగే Homework is a noun(నామవాచకం), జుతీశీఅశిబఅ (సర్వనామం), ఖఎఅఐఇజఐఐ(విశేషణం) శీతీ జఐతీఎ(క్రియ)?" అని ప్రశ్నించగా, విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం "జెష్టు ఐం అశీబఅ(నామవాచకం)?" అని అడగగా, విద్యార్థులు "ఘెఐఎ శీఱ ఖ జూఎదీఅశీఅ, జూశీఱఅఎ్, ఇటఱఅస్ వేష (దీశీబఅ (నామవాచకం) అంటే వ్యక్తి, స్థలం, వస్తువు, జంతువు (లేదా) భావానికి పేరు తెలిపే పదం)" అని సమాధానం చెప్పారు. "ఎఐఇ అంటే ఏమిటి?" అని ప్రశ్నించగా, విద్యార్థులు "ూఅఎ ఖఓఐఅశీఱ ఐం ఖ జఐతీఎ. (ఎఐఇ (క్రియ) అంటే పని, చర్య (లేదా) స్థితిని తెలిపే పదం)" అని సమాధానం ఇచ్చారు. ఏ వాక్యమూ ఎప్రు(ఎందుకు), ఎష్టు(ఏమిటి) వంటి ప్రశ్నార్థక పదాలతో ముగియకూడదని, సరైన వాక్య నిర్మాణం ఎలా ఉండాలో విద్యార్థులకు తానే స్వయంగా కలెక్టర్ అర్థమయ్యేలా వివరించి, ఇంగ్లీష్ గ్రామర్లోని ప్రాథమిక అంశాలను బోధించారు. అనంతరం 10వ తరగతిని సందర్శించి, ఫిజిక్స్ (భౌతిక శాస్త్రం) బోధన తీరును పరిశీలించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. అదే విధంగా వంటశాలను పరిశీలించిన కలెక్టర్, కట్టెల పొయ్యిపై వంట చేయడాన్ని గమనించి, అసహనం వ్యక్తం చేశారు. గ్యాస్పై మాత్రమే వంట చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ లబ్ధిదారులు ఎంపిక పారదర్శకం గా జరగాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసేందుకు..క్షేత్రస్థాయి పరిశీలనను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, చేయూత పెన్షన్ ల మీద మంగళవారం



కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి రివ్యూ నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రెండవ విడత కీ సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా, పారదర్శకంగా జరగాలని అన్నారు . రెండవ విడత లో భాగం గా.. గుడిసెల్లో, తాత్కాలిక నివాసాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో.. ఇందుకు సంబంధించిన ప్రక్రియ త్వరగా కావాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు చేయూత పెన్షన్ మీద మాట్లాడుతూ...కొత్త పెన్షన్ మంజూరి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఈ నెల 25వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు వీబీ జీ రామ్ జీ లో భాగం గా.. గ్రామీణ కమిటీల ద్వారా త్వరగా పనులను గుర్తించాలన్నారు. ఎల్ నీనో ప్రభావం దృష్ట్యా...జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వల పనులను గుర్తించి ఎక్కువ మందికి ఉపాధి కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశం లో ఇంచార్జ్ పీడీ మేన శ్రీను, హౌసింగ్ పీడీ సిద్ధార్థ నాయక్, అన్ని మండలాల ఎంపీడీఓ లు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

- కెనాల్లో నీరు లేకపోవడంతో ట్యాంకర్లు, ఇసుక బస్తాలతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు





మన మీ వార్త హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 22

హుజురాబాద్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహించనున్న సందర్భంగా బుధవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్సారెస్పీ కెనాల్లో నీటి ప్రవాహం లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి కెనాల్లో నింపడంతో పాటు, ఇసుక బస్తాలు అడ్డుగా పేర్చి నీటిని నిల్వ చేస్తున్నారు. సుమారు 150కు పైగా వినాయక విగ్రహాల నిమజ్జనానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. కెనాల్లో నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చైర్పర్సన్ రొంటాల సుహాసిని తెలిపారు. నిమజ్జనం ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ కొనసాగుతుందని, భక్తుల భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# హనుమకొండటీబీ ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- క్యాంపులను పక్కాగా నిర్వహించి స్క్రీనింగ్ చేయాలి
- హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం పై జిల్లాస్థాయి సమన్ వయ కమిటీ సమావేశం. టీబీ ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... టీబీ నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే స్క్రీనింగ్ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టి, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని త్వరగా గుర్తించి తగిన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అనుమానితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు
మండల స్థాయిలో కూడా సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్యక్రమం అమలు తీరును సమీక్షించాలన్నారు. టీబీ నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. హై రిస్క్ కేసులను నిరంతరం పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన పరీక్షలు, చికిత్స, మందుల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, వ్యాధిని ముందస్తుగా గుర్తించడం ద్వారా మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ మన్మోహన్ రాజు 50 న్యూట్రిషన్ కిట్లకు అయ్యే ఖర్చు 35 వేల రూపాయలను అందజేయగా , సామాజిక బాధ్యతలో భాగంగా టీబి ఉచెస్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి రవి 10 న్యూట్రిషన్ కిట్లు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శాయంపేటలో పనిచేస్తున్న బి.మల్లేశం 10 న్యూట్రిషన్ కిట్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఐదు న్యూట్రిషన్ కిట్స్, డిప్యూటీ ఐవీనూ, డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఐదు న్యూట్రిషన్ కిట్స్ ను...టీబి తో బాధపడుతున్నటు వంటి వారికి అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గిరిరాజ్ గౌడ్ ,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాకాంత్, కాకతీయ వైద్య కళాశాల ఎస్.పి.ఎం డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లా లో సాఫిగా నిమజ్జన ప్రక్రియ పూర్తి కావాలి

- నోడల్ అధికారుల నియామకం
- షిఫ్ట్ ల వారీగా బాధ్యత లు
- నిమజ్జనం పూర్తి అయ్యేవరకు తప్పకుండ ఉండాలి
- క్రెన్స్, లైటింగ్,లైఫ్ జాకెట్ తదితర సదుపాయాల ఏర్పాటు పూర్తి కావాలి
- భక్తులకు ఇబ్బందులు కలగద్దు
- వివిధ శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ఈ నెల 23 న ( రేపు ) జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా అధికారులు సమన్వయముగా పని చేసి జిల్లా లో ప్రశాంత వాతావరణం లో నిమజ్జన ప్రక్రియ పూర్తి అయ్యేలా పని చేయాలనీ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. వినాయక నిమజ్జనం ఏర్పాట్ల మీద మంగళవారం కలెక్టర్ చాహత్ బాజ్ పాయి...అదనపు కలెక్టర్ రవి,+ఖఎఖ కమిషనర్ వెంకన్న, ఆర్డీవో లు, డీసీపీ లు, ఏసీపీ లు,రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి ఇరిగేషన్, విద్యుత్, మత్స్య, వైద్య మొదలగు శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలును తెలిపారు
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా లో వినాయక నిమజ్జనం అయ్యే ప్రతీ చోట అధికారులు అలర్ట్ గా ఉండి నిమజ్జనం ప్రక్రియ సాఫిగా జరిగేలా బాధ్యత గా వ్యవహారించాలన్నారు
అన్నీ చోట్ల క్రెన్స్ అందుబాటులో పెట్టాలన్నారు
లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జనరేటర్స్ లను కుడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు
తాగు నీరు సదుపాయం , లైఫ్ జాకెట్స్, గజ ఈతగాళ్లు ఉండాలన్నారు
నిమజ్జనం పాయింట్ ల వద్ద డ్యూటీ ఉన్న ప్రతీ అధికారి నిమజ్జనం పూర్తి అయ్యే వరకు అలర్ట్ గా ఉండాలన్నారు
నిమజ్జనం ప్రక్రియ ని పర్యవేక్షణ చేయడానికి నోడల్ అధికారులను నియమించామన్నారు.. వారందరు తమ విధులను సరిగ్గా నిర్వహించాలన్నారు
నిమజ్జనం చోటు కీ వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు

# సూర్యాపేట కలెక్టర్ గారికి పిర్యాదు

మీ వార్త సెప్టెంబర్ 23 సూర్యపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా....పులిచింతల...
విషయంనెమలిపురి అటవీ భూముల అన్యాక్రాంతం మరియు రెవెన్యూ రికార్డుల తప్పులపై ఫిర్యాదు1. సర్వే నెం. 318 భూ కబ్జా: చీర్లపాలెం మండలం నెమలిపురి సర్వే నెం.318 లోని 1393 ఎకరాల భూమి 1955లోనే ప్రభుత్వం అటవీ శాఖకు ఇచ్చిన Protected Forest Land. దీనిని కొందరు వ్యక్తులు 2018లో నకిలీ పట్టాలు, ఫోర్జరీ పత్రాలతో తమదిగా చూపి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే బోర్డులు పెట్టి భూమిని కాపాడాలి.
సర్వే నెం. 52 లో రికార్డు తారుమారు
పక్కనే ఉన్న వెజినేపల్లి గ్రామ సర్వే నెం.52 లో 1954-55లో కేవలం 29 గుంటల భూమి మాత్రమే ఉంది. కానీ 1960-61లో దానిని అక్రమంగా 605 ఎకరాలుగా మార్చేశారు. దీనివల్ల రెండు గ్రామాల మధ్య సరిహద్దు వివాదం వచ్చింది. ఈ 605 ఎకరాల పేరుతోనే 1975 నుండి ఇప్పటివరకు భూముల అమ్మకాలు, వెంచర్లు జరుగుతున్నాయి. వారి డిమాండ్ నెమలిపురి 318 భూమి అంతా అటవీ భూమేనని, వెజినేపల్లి 52 లో అసలు భూమి లేదని, తప్పుడు రికార్డులను



తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న డా. పగడాల కాళీ ప్రసాద్ రావు

పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల: పరకాల పట్టణంలోని శక్తి స్థల్ (మార్కెట్ రోడ్ సర్కిల్) వద్ద బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం బీజేపీ నాయకులు వేముల సధారాణి, ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు.
ఈ సందర్భంగా భక్తులకు వినాయక నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, వార్డు కౌన్సిలర్లు కుక్కల విజయ్, ఆకుల లావణ్య శ్రీధర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పీ. జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు మిడ్దోటి నరేష్, పరకాల



పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, కాచం గురు ప్రసాద్, దుబాసి కృష్ణ ప్రసాద్, మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, కుంట మల్ల గణేష్, బిజెపి నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, రేవంత్, సిద్దు పోరెడ్డి, రాచర్ల నరేష్, ఆర్.టి. ఏ ఆ సి టీ సీ ఈ ల ల జశీఅజవఅవతీ శ్రావణ్, కందుల రవి వర్మ, బోసు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు సర్వం సిద్ధం

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



సెప్టెంబర్ 23న నిర్వహించనున్న గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో వరంగల్ జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్ మంగళవారం పరిశీలించారు. వినాయక నిమజ్జనానికి గుర్తించిన చెరువుల వద్ద చేపట్టిన ఏర్పాట్లను వరంగల్ ఆర్డీవో సుమ, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఎల్. కిషోర్ కుమార్ సూచించారు. భక్తులు నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించాలని, పిల్లలు మరియు వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు అయితే టోల్ ఫ్రీ నెంబర్ 18004253424,9154252936 కి కాల్ చేసి సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

## రామంతాపూర్‌లో గణనాథునికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్

రామంతాపూర్, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామంతాపూర్‌లోని అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి, జ్ఞానం, శుభం, విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిభావంతో నిర్వహించడంతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యత పెంపొందించేలా జరుపుకోవాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు సంప్రదాయాలను గౌరవిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు అర్జున్, ముత్యాల నరసింహ, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార యాత్ర 100 కిలోమీటర్లు పూర్తి

- మల్లన్నతో కలిసి యాత్రలో పాల్గొన్న టీఆర్పీ స్టేట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ లింగం యాదవ్





హైదరాబాద్, సెప్టెంబర్ 22 ( మన మీ వార్త):

బీసీల రాజకీయ హక్కులు, రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర 100 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా టీఆర్పీ స్టేట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ లింగం యాదవ్ మల్లన్నతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. యాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపారు. లింగం యాదవ్ మాట్లాడుతూ.. బీసీలలో రాజకీయ చైతన్యం తీసుకురావడంతో పాటు, వారి హక్కులు, సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బీసీ రాజ్యాధికార యాత్ర కొనసాగుతోందని తెలిపారు. యాత్రకు ప్రజల నుంచి లభిస్తున్న స్పందన, మద్దతు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తున్నాయని పేర్కొన్నారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం చేపట్టిన ఈ యాత్రలో తాను మల్లన్నతో కలిసి ముందుకు సాగుతానని లింగం యాదవ్ తెలిపారు.

## అన్నదాన వితరణ కార్యక్రమం ను ప్రారంభించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

మన మీ వార్త సెప్టెంబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ అండర్ రైల్వే గేట్ లోని పెరుకవాడ లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజున వడ్డే కోటేశ్వర్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వడ్డే కోటేశ్వర్ సారయ్యను శాలువాతో సత్కరించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 1000 మంది భక్తులు హాజరై అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆయుబ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు నల్గొండ రమేష్, గోరంట్ల రాజు,రాజనాల శ్రీహరి,జనసేన పార్టీ జిల్లా నాయకులు కరాటే ప్రభాకర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్



సెప్టెంబర్ 22 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

వెల్దుర్తిలోహనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం భక్తులు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ అనిత బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడుశ్రీనివాస్ గౌడ్ అనురాధ దంపతులు వినాయక ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పురోహితులు విజయ మోహన్ పూజా కార్యక్రమాలు నిర్వహించి దంపతులను ఆశీర్వదించారు. దంపతులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ మేడిపల్లి మండల నూతన కౌన్సిల్ ఎన్నిక




బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 22 (మన మీ వార్త)



ఉప్పల్ డిపోలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో మేడిపల్లి మండల ఏఐఎస్ఎఫ్ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్, సీపీఐ మేడిపల్లి మండల నాయకులు రచ్చ కిషన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. విద్యార్థుల హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం మేడిపల్లి మండల ఏఐఎస్ఎఫ్ నూతన కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్, కార్యదర్శిగా అరవింద్, ఉపాధ్యక్షుడిగా వెంకట్, సహాయ కార్యదర్శిగా హర్షవర్ధన్, కోశాధికారిగా శివమణి ఎన్నికయ్యారు. నూతన కౌన్సిల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నాయకులు సూచించారు.

## శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు



పరకాల ప్రతినిధి మనమీ వార్త

హనుమకొండ జిల్లా పరకాల శ్రీ గజాణన ఉత్సవ మండలీ, మూడు చింతల్, నయీం నగర్ హనుమకొండ లో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకుని అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న విగ్రహ అధ్యక్షులు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ , 53వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ , పరకాల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఏకు రాజు, నాయకులు బొచ్చు జెమిని, ఆనంద్ రెడ్డి, చంద్రమౌళి, వెంకటరమణ, మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు


## రేపు జరగబోయే నిమజ్జనం ఏర్పాట్ల పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్

పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లా పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని చలివాగులో రేపు జరగబోయే గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఇలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది మరియు వివిధ శాఖల ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బండ్లగూడ ఆర్టీఏలో కలకలం.. ముగ్గురిపై సస్పెన్షన్ వేటు!









- నగదు లెక్కింపు వీడియోతో వెలుగులోకి వ్యవహారం
- అర్ధరాత్రి వరకు ఏసీబీ తనిఖీలు... అనుమానాస్పద లావాదేవీలపై ఆరా
- కానిస్టేబుల్ అరుణ్, ఎంవీఐ భీమ్‌సింగ్, ఆర్టీవో రాంచందర్‌పై చర్యలు
- తొలుత హెడ్‌ఆఫీస్‌కు అటాచ్... ఆ వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబరు 22 మీ వార్త

హైదరాబాద్: బండ్లగూడ ప్రాంతీయ రవాణా కార్యాలయంలో నగదు లెక్కిస్తున్న కానిస్టేబుల్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి, పలు లావాదేవీలు, కార్యాలయంలో లభించిన నగదుపై ఆరా తీసినట్లు అధికారులు వెల్లడించారు. తనిఖీలు అర్ధరాత్రి వరకు కొనసాగినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో కానిస్టేబుల్ అరుణ్ నాయక్‌ను అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ సందర్భంగా తన వద్ద కనిపించిన నగదుకు సంబంధించి వివరణ ఇచ్చినట్లు, ఆ నగదు ఎంవీఐ భీమ్‌సింగ్ నాయక్, ఆర్టీవో రాంచందర్ నాయక్‌కు సంబంధించినదని ఆయన తెలిపినట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఈ వాంగ్మూలంలోని అంశాలు దర్యాప్తులో అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**మొదట అటాచ్...తర్వాత సస్పెన్షన్!**

ఏసీబీ తనిఖీల నేపథ్యంలో రవాణా శాఖ కమిషనర్ కె. ఇలంబర్తి చర్యలకు దిగారు. తొలుత కానిస్టేబుల్ అరుణ్‌ను సస్పెండ్ చేయడంతో పాటు ఎంవీఐ భీమ్‌సింగ్, ఆర్టీవో రాంచందర్‌లను రవాణా శాఖ ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వార్తా నివేదికలు తెలిపాయి.అనంతరం కొద్ది వ్యవధిలోనే ఎంవీఐ భీమ్‌సింగ్, ఆర్టీవో రాంచందర్‌లను కూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయంలో ఒకేసారి ముగ్గురు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లైంది.

**ఏసీబీ దృష్టిలో ఏముంది?**

ఏసీబీ అధికారులు కార్యాలయంలోని కొన్ని లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నట్లు, అవకతవకలపై పరిశీలన కొనసాగుతున్నట్లు వెల్లడించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కొందరు సిబ్బంది వద్ద నగదు కూడా లభించినట్లు ఏసీబీ అధికారులు తెలిపినట్లు ప్రచురిత వార్తల్లో ఉంది.రవాణా శాఖ కార్యాలయాల్లో ఏజెంట్ల ప్రమేయంపై గతంలోనే ఉన్నతాధికారులు హెచ్చరికలు చేసిన నేపథ్యంలో తాజా ఘటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. కార్యాలయాల్లో దళారుల ప్రమేయాన్ని అరికట్టాలని, సంబంధిత ఆర్టీవోలు బాధ్యత వహించాలని శాఖ ఇప్పటికే స్పష్టం చేసినట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి.

**ఇక దర్యాప్తులో తేలాల్సిన అంశాలు...**

బండ్లగూడ కార్యాలయంలో నగదు ఎందుకు లెక్కించారు? ఆ నగదు ఎవరిది? కార్యాలయ లావాదేవీలతో దానికి సంబంధం ఉందా? ఏజెంట్ల ప్రమేయం ఉందా? అధికారులు లేదా సిబ్బందికి నగదు చేరిందా? అనే అంశాలపై ఏసీబీ దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది.సస్పెన్షన్ అనేది శాఖాపరమైన చర్య మాత్రమే కాగా, ఆరోపణలకు సంబంధించి తుది బాధ్యత లేదా నేరం దర్యాప్తు, అధికారిక విచారణ అనంతరం నిర్ధారించాల్సి ఉంటుంది....

# సమస్యల వలయంలో పారిశ్రామిక వాడ.

- టీజిఐఐసి పారిశ్రామిక వాడలో మౌలిక వసతులు అధ్వానంగా మారడంతో వాహనదారులకు , పాదచారులకు తీవ్ర ఇబ్బందులు

మనోహరాబాద్ సెప్టెంబర్ 22 మన మీ వార్త ప్రతినిధి.





మండల పరిధిలో పారిశ్రామిక వాడలో మౌలిక వసతులు అధ్వానంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు గుంతలమయంగా మారడం, రోడ్ల పక్కన చెత్త పేరుకుపోవడం, రోడ్డు మరమ్మతు పనులు నత్తనడకన సాగుతుండటంతో సమస్యలు మరింత తీవ్రంగా మారాయి. ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కాల్లకల్ పారిశ్రామిక వాడల్లో పరిస్థితులు అధ్వానంగా మారాయని స్థానికులు వాపోతున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో మౌలిక వసతుల నిర్వహణపై సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ ఐలా, టీజీఐఐసీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**-చెత్తతో గుంతలలో నిలిచిన మురుగు నీటితో దుర్వాసన.**

పారిశ్రామిక వాడలో రోడ్ల పక్కన ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోవడంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. చెత్త నుంచి దుర్వాసన వెదజల్లుతుండటంతో కార్మికులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో చెత్తతో పాటు బురద చేరడంతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-వర్షంతో గుంతల మయంగా ఇరుపక్కల మారిన రోడ్డు.**

రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు ఆటోలు భారీ లారీలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పాదచారులు సైతం బురద చెత్త గుంతల మధ్య నడవవలసిన నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది పారిశ్రామిక ప్రాంతం కావడంతో నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు కార్మికుల రాకపోకలు సాగిస్తుంటారు అయినప్పటికీ రోడ్ల నిర్వహణ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**-గత నాలుగు నెలలుగా పనులు గుత్తేదారు అలసత్వంతో నిలిచిపోయినా రోడ్డు మరమ్మతులు.**

పారిశ్రామిక వాడలో నిత్యం వందలాదిమంది మహిళా కార్మికులతో రాకపోకలు సాగించే ప్రధాన రహదారి విస్తరణ రోడ్డు రెండు వైపులా వెడల్పు పనులు చేపట్టి మధ్యలోనే నిలిపివేసినందున తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.భారీ వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు పనుల పురోగతిని పరిశీలించి గుత్తేదారుపై చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

# గణనాథుని సేవలో ఆదివాసీ గ్రామాలు





కాసిపేట, సెప్టెంబర్ 22 :(మన మీ వార్త మండల ప్రతినిధి)

గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు కాసిపేట మండలంలోని గట్రాపల్లి, సాలెగూడ ఆదివాసీ గిరిజన గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో గణనాథునికి నిత్య పూజలు, నిర్వహిస్తూ భక్తులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. తొమ్మిది రోజులుగా గణనాథుని ఆరాధిస్తున్న ఆదివాసీ గిరిజనులు తమ పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. సంప్రదాయ నృత్యాలు చేస్తూ, గీతాలు ఆలపిస్తూ గణనాథుని స్మరించడం ద్వారా తమ భక్తిని చాటుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గట్రాపల్లి గ్రామంలోని గణనాథుని మండపం వద్ద ఇప్పలగూడ శ్రీ సంత్ సద్గురు పూలాజి బాబా ధ్యాన కేంద్రం భక్త మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భజనలు, భక్తిగీతాలు ఆలపిస్తూ గణనాథుని నామస్మరణ చేశారు.



విఘ్నాలను తొలగించి జ్ఞానం, శుభం, ఐశ్వర్యాన్ని ప్రసాదించే దేవుడిగా గణపతిని భక్తులు కొలుస్తారు. ఆధ్యాత్మికతతో పాటు గ్రామీణ సంస్కృతి, ఆదివాసీ సంప్రదాయాలను మేళవిస్తూ నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు భక్తుల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయి. భక్తి, సంప్రదాయం, సేవ అనే మూడు అంశాలు కలగలిసిన ఈ వేడుకలు గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# గణనాథుని సేవలో ఆదివాసీ గ్రామాలు





**కాసిపేట, సెప్టెంబర్ 22 :(మన మీ వార్త మండల ప్రతినిధి)**

గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు కాసిపేట మండలంలోని గట్రాపల్లి, సాలెగూడ ఆదివాసీ గిరిజన గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో గణనాథునికి నిత్య పూజలు, నిర్వహిస్తూ భక్తులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. తొమ్మిది రోజులుగా గణనాథుని ఆరాధిస్తున్న ఆదివాసీ గిరిజనులు తమ పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. సంప్రదాయ



నృత్యాలు చేస్తూ, గీతాలు ఆలపిస్తూ గణనాథుని స్మరించడం ద్వారా తమ భక్తిని చాటుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గట్రాపల్లి గ్రామంలోని గణనాథుని మండపం వద్ద ఇప్పలగూడ శ్రీ సంత్ సద్గురు పూలాజి బాబా ధ్యాన కేంద్రం భక్త మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భజనలు, భక్తిగీతాలు ఆలపిస్తూ గణనాథుని నామస్మరణ చేశారు. విఘ్నాలను తొలగించి జ్ఞానం, శుభం, ఐశ్వర్యాన్ని ప్రసాదించే దేవుడిగా గణపతిని భక్తులు కొలుస్తారు. ఆధ్యాత్మికతతో పాటు గ్రామీణ సంస్కృతి, ఆదివాసీ సంప్రదాయాలను మేళవిస్తూ నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు భక్తుల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయి. భక్తి, సంప్రదాయం, సేవ అనే మూడు అంశాలు కలగలిసిన ఈ వేడుకలు గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మంజీరా అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో....

**- శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఘనంగా సలంగై పూజా వేడుకలు నిర్వహించారు.**

**శ్రీనివాస్ నగర్ , సెప్టెంబర్ 22: (వార్త ప్రతినిధి)**

పదాలకు మించిన భావవ్యక్తీకరణలు నాట్యంలో ఒక భాగం అని ఆ నాట్యమే భారత సంస్కృతికి ఆదర్శమని మంజీరం అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ బృందం తెలియజేసింది. మంజీరం అకాడమీ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శ్రీనివాస నగర్ కాలనీలో మంగళవారం భరతనాట్య వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మల్కాజ్గిరి కమిషనర్ సుమతి హాజరయ్యారు ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ గణేష్ సురక్ష సంకల్పం సహచరి మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రజలకు పలు సూచనలు తెలిపారు అందులో ముఖ్యంగా ఐదు విషయాలు తెలియజేశారు మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, మహిళా భద్రత, ట్రాఫిక్ భద్రత, ఆహార భద్రత

**ఈ ప్రదర్శనలో ఫైనాన్స్ విద్యార్థుల మొదటి**



**బ్యాచ్ వేడుకలు నిర్వహించారు.**

ఈ సందర్భంగా అష్టలక్ష్మి స్తోత్రం, హరివరసనం, హనుమాన్ చాలీసా భరతనాట్య నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి అనంతరం సంస్థ వ్యవస్థాపకురాలు సురాగా ప్రసాద్ యూరవల్లి మాట్లాడుతూ... శాస్త్రీయ నృత్య ప్రదర్శనలను నిర్వహించడంతోపాటు వాటిలో ఉండే భావాన్ని సైతం విద్యార్థులకు నేర్పించాలనేది తమ లక్ష్యం అని తెలిపారు.

భరతనాట్యం ఎంతో ముఖ్యమైనదని, నాట్యంతో పిల్లలకు మన ఆధ్యాత్మికత ఆలోచనలను తెలియజేయాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు





నేర్చుకోవడం వల్ల పిల్లలకు ఆత్మవిశ్వాసం పెంపొందించబడతాయని తెలిపారు.....

# బుల్లెట్ ట్రైన్ సాధన దీక్షకు పాస్టర్ల సంఘీభావం

**- సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలంటూ కొనసాగుతున్న నిరసన దీక్ష**

**మీ వార్త సెప్టెంబర్ 22 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షకు వివిధ వర్గాల నుంచి మద్దతు పెరుగుతోంది. ఇందులో భాగంగా సూర్యాపేటకు చెందిన పాస్టర్లు దీక్షా శిబిరాన్ని సందర్శించి, నిరసన దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.
ఈ సందర్భంగా పాస్టర్లు ఎం. గోవర్ధన్, జి. బాబురావు, డేవిడ్ రాజు, ఇస్సాక్, సాములు, కిరణ్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు, సూర్యాపేట ప్రాంతం అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

బుల్లెట్ ట్రైన్ వంటి అత్యాధునిక రవాణా సౌకర్యం సూర్యాపేట మీదుగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా చేపడుతున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.
దీక్షా శిబిరంలో పాల్గొన్న పాస్టర్లు మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా అభివృద్ధి, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బుల్లెట్ ట్రైన్ కారిడార్ కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజల ఆకాంక్షను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో



కొనసాగుతున్న ఈ నిరసన దీక్షకు రోజురోజుకూ వివిధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, వ్యాపారులు, యువత, మహిళలు, మత పెద్దలు తదితరులు సంఘీభావం ప్రకటిస్తుండటంతో ఉద్యమం మరింత విస్తరిస్తోంది.

## ఎంపీపీ ఎస్ స్కూల్, విద్యార్థులకు షీ టీమ్

# పోక్సో చట్టంపై అవగాహన

**కమాన్ పూర్** : రామగుండం సి. పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి షీ టీమ్ వారు, సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి గ్రామం లోని ఎంపీపీ ఎస్ స్కూల్, విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, గుడ్ టచ్ బాడ్ టచ్, గురించి విద్యార్థులు తెలియని వారి పట్ల ఎలా ఉండాలి, పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లో ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టి- సేఫ్ ఆప్



వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ అశోక్ , ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, మౌనిక పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- తాటిగూడ గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో సర్పంచ్ మడావి వెంకటేష్**

**కాసిపేట, సెప్టెంబర్ 22:(మన మీ వార్త మండల ప్రతినిధి)**



గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తాటిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ మడావి వెంకటేష్ సూచించారు. మంగళవారం తాటిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిలిచిపోయిన సైడ్ డ్రైనేజీలు, వర్షపు నీటి కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై సమీక్షించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం సురక్షిత తాగునీటిని అందించాలని సంబంధిత సిబ్బందికి సర్పంచ్ సూచించారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వార్డు సభ్యులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, వార్డు సభ్యులు మడావి దేవు, సిడం శ్రీనివాస్, గుండవేణి రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటపల్లిలో ఘనంగా నవరాత్రి వేడుకలు

**తాండూరు** : తాండూరు మండలం చౌటపల్లి గ్రామపంచాయతీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలు గ్రామస్తులను అలరించాయి. యువత, భక్తులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గణపతి నవరాత్రి వేడుకలు గ్రామ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శాలిగామ బానయ్య, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన శంకర్ ఆర్ఎంపి, వార్డు మెంబర్ రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య, గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ చీమల శంకర్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు**

**మణుగూరు తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సూచనలు**

**భద్రాద్రి కొత్తగూడెం** మణుగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి రెవెన్యూ సిబ్బంది పనితీరును, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రెవెన్యూ అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా వారి సమస్యలపై వెంటనే స్పందించాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించి పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని, ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి నీరు అందించలి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్** : గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రస్తుతం కెనాల్‌లో తగినంత నీరు లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. నిమజ్జనానికి అనుకూలంగా ఉండేలా వెంటనే ఎస్సారెస్పీ ద్వారా కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని కోరారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలకు ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేస్తే గణేష్ నిమజ్జన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కెనాల్‌లో నీటిని విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆపద మిత్ర శిక్షణతో సామాజిక సేవకు సిద్ధమైన వాలంటీర్లు

**కరీంనగర్** : ఆపద సమయంలో తక్షణమే స్పందించి ప్రాణాలను కాపాడేలా వాలంటీర్లను తీర్చిదిద్దడమే ఆపద మిత్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా గుడిపేట 13వ బెటాలియన్‌లో సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు నిర్వహించిన వారం రోజుల శిక్షణలో విపత్తుల సమయంలో జాగ్రత్తలు, ప్రథమ చికిత్స, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. 13వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శిక్షణను కేవలం సర్టిఫికెట్‌కే పరిమితం చేయకుండా అవసరమైన సమయంలో ప్రజలకు సహాయం చేయాలని అన్నారు. ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి 67 మంది వాలంటీర్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ గౌరవ అధ్యక్షులు సురేందర్ రెడ్డి తదితరులు వాలంటీర్లను అభినందించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కిట్లు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అర్జున్, ఎలిజబెత్ రాణి, రాజేందర్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుల దర్శనం.. కందుల సంధ్యారాణి

**గోదావరిఖని:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి సందర్శించి, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులతో కలిసి గణనాథుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని స్వయంగా భోజనాలను వడ్డించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సేవాభావం, సామాజిక స్ఫూర్తిని పెంపొందించేలా కొనసాగుతున్నాయని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రజలందరూ గణనాథుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కందుల సంధ్యారాణి కోరారు. నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అపశ్రుతులు చోటుచేసుకోకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పార్లమెంట్‌లో కొత్త రికార్డు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల విషయంలో అరుదైన పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభ, రాజ్యసభలు నిరవధికంగా వాయిదా పడి 40 రోజులు గడిచినా, మాన్‌సూన్ సెషన్ మాత్రం అధికారికంగా ముగియలేదు. సాధారణంగా సభలు నిరవధికంగా వాయిదా పడిన తర్వాత మూడు, నాలుగు రోజుల్లో రాష్ట్రపతి ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ చేస్తారు. కానీ ఈసారి ఇప్పటివరకు అలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో ప్రభుత్వం ఏదైనా కీలక బిల్లును వర్షాకాల సమావేశాలను తిరిగి కొనసాగిస్తూ తీసుకురావాలనుకుంటోందా అనే చర్చ మొదలైంది. రెండు సభలు ఇంతకాలం ప్రొరోగ్ కాకుండా ఉండటం ఇదే తొలిసారి అని మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ పీడీటీ ఆచారి తాజాగా వెల్లడించారు. 2015లో కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. అప్పట్లో రెండు సభలు 28 రోజుల తర్వాత ప్రొరోగ్ అయ్యాయి. అప్పటి ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) చట్టంపై ఏకాభిప్రాయం కోసం ప్రయత్నాలు చేసింది. ఇప్పుడు 40 రోజులు దాటడంతో ఆ రికార్డు కూడా అధిగమించినట్లైంది. 2026 మాన్‌సూన్ సెషన్ జులై 20న ప్రారంభమై ఆగస్టు 13న ముగిసింది. మొత్తం 25 రోజుల వ్యవధిలో 19 సిట్టింగ్స్ జరిగాయి. రెండు సభల్లో పలు బిల్లులు ఆమోదం పొందాయి. అయితే కీలకమైన కొన్ని ప్రతిపాదనలు మాత్రం పెండింగ్‌లోనే ఉన్నాయి.



### అసలు ఎందుకు ప్రొరోగ్ చేయలేదు?

పార్లమెంట్ సమావేశం ముగియడం, సభను నిరవధికంగా వాయిదా వేయడం రెండూ ఒకటే కాదు. అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటే సభను తదుపరి తేదీ ప్రకటించకుండా వాయిదా వేయడం. ప్రొరోగేషన్ అంటే ఆ సమావేశాన్ని అధికారికంగా ముగించడం. రెండో ప్రక్రియ రాష్ట్రపతి ఉత్తర్వులతో జరుగుతుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం పార్లమెంట్‌ను సమావేశపరచడం, ప్రొరోగ్ చేయడం రాష్ట్రపతి అధికార పరిధిలో ఉంటుంది. అయితే ఇది కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు జరుగుతుంది. అందువల్ల మాన్‌సూన్ సెషన్‌ను ఇంకా అధికారికంగా ముగించకపోవడం వెనుక ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి నిర్ణయంపై ఆసక్తి పెరిగింది.

### మహిళా రిజర్వేషన్- డీలిమిటేషన్‌పై చర్చ

ప్రస్తుతం ప్రధానంగా మహిళా రిజర్వేషన్, లోక్?సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ప్రతిపాదనలే చర్చలో ఉన్నాయి. మహిళలకు లోక్?సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ సవరణ ఇప్పటికే 2023లో చట్టంగా మారింది. అయితే దాని అమలుకు నియోజకవర్గాల పునర్విభజన, జనగణనతో సంబంధం ఉన్న నిబంధనలు కీలకంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రధానంగా మహిళా రిజర్వేషన్, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ప్రతిపాదనలే చర్చలో ఉన్నాయి. మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ సవరణ ఇప్పటికే 2023లో చట్టంగా మారింది. అయితే దాని అమలుకు నియోజకవర్గాల పునర్విభజన, జనగణనతో సంబంధం ఉన్న నిబంధనలు కీలకంగా ఉన్నాయి. 2026 బడ్జెట్ సమావేశాల సమయంలో మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయడానికి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చింది. అయితే అవసరమైన రాజ్యాంగ మెజారిటీ లభించకపోవడంతో ఆ బిల్లుపై తదుపరి చర్య కొనసాగలేదు. దానికి అనుబంధంగా ఉన్న డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులు కూడా ముందుకు సాగలేదు.

### దక్షిణాది రాష్ట్రాల ఆందోళన

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ స్థానాల వాటా తగ్గే అవకాశం ఉందన్న ఆందోళన కొంతకాలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు ఇది ప్రతికూలంగా మారుతుందన్న వాదన ఉంది. ఆ ఆందోళనలను తగ్గించేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలను ఒకే నిష్పత్తిలో పెంచే ఫార్ములాపై చర్చ జరుగుతోందన్న సమాచారం ఉంది. ఇందులో 50 శాతం వరకు స్థానాల పెంపు ప్రతిపాదన ఉందన్న ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ అంశంపై తుది నిర్ణయం, అధికారిక బిల్లు వివరాలు స్పష్టంగా వెలువడాల్సి ఉంది.

### ప్రత్యేక సమావేశం ఉంటుందా?

వర్షాకాల సమావేశాలను ఇంకా ప్రొరోగ్ చేయకపోవడంతో మరో అంశంపై కూడా ఊహాగానాలు పెరిగాయి. కొత్తగా ప్రత్యేక సమావేశం నిర్వహించకుండా, ప్రస్తుతం ముగింపు ప్రకటన రాని సమావేశాన్ని అవసరమైన సమయంలో కొనసాగించే అవకాశం ఉందా అనే చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌కు సంబంధించిన బిల్లుల కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించే అవకాశం ఉందని గతంలో పలు నివేదికలు వచ్చాయి. అయితే ఇప్పటివరకు ప్రత్యేక సమావేశానికి తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు.

### శీతాకాల సమావేశాల ముందు కీలక పరిణామం

సాధారణంగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ చివరి వారంలో ప్రారంభమై క్రిస్మస్‌కు ముందు ముగుస్తాయి. అంతకుముందే మాన్‌సూన్ సెషన్ అధికారికంగా ముగించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వచ్చే రోజుల్లో కేంద్రం తీసుకునే నిర్ణయం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం మాత్రం ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఆగస్టు 13న రెండు సభలు నిరవధికంగా వాయిదా పడినా, సెషన్ అధికారికంగా ముగియలేదు. 40 రోజులకు చేరిన ఆ అసాధారణ పరిస్థితి పార్లమెంటరీ ప్రక్రియలోనే కొత్త రికార్డుగా నిలిచింది.

# భారత్- ఒపెక్ చమురు బంధం మరింత బలోపేతం

ప్రపంచంలోనే అతిపెద్ద చమురు వినియోగదారుల్లో మూడో స్థానంలో ఉన్న భారత్- పెట్రోలియం ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్ (ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్) మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతమయ్యాయి. దిల్లీ వేదికగా మంగళవారం భారత్, ఒపెక్ కూటమి మధ్య 7వ హై లెవల్ ఎనర్జీ డైలాగ్ (ఉన్నత స్థాయి ఇంధన చర్చలు) విజయవంతంగా ముగిసింది. ప్రపంచ చమురు మార్కెట్లో ఒకవైపు అనిశ్చితి, ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్న వేళ భారత్, ఒపెక్ మధ్య ఈ చర్చలు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశానికి భారత పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ, ఒపెక్ సెక్రటరీ జనరల్ హైథమ్ అల్ ఘైస్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ముఖ్యంగా చమురు మార్కెట్లో స్థిరత్వం, ఇంధన భద్రత, చమురు రంగంలో పెట్టుబడులు పెట్టడం వంటి అంశాల గురించి విస్తృతంగా చర్చించారు. పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అంగీకరించారు. భారత్ తన చమురు అవసరాల్లో ఏకంగా 88 శాతానికిపైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. దీంతో అంతర్జాతీయ చమురు మార్కెట్లో ధరల హెచ్చుతగ్గులు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు వంటివి భారత ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలోనే భారత్, ఒపెక్ మధ్య పరస్పర సహకారం, సత్సంబంధాలు ఉన్నాయని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఒపెక్ ప్రధాన కార్యదర్శి అందిస్తున్న సహకారానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని హర్దీప్ సింగ్ పురీ పేర్కొన్నారు. రానున్న దశాబ్దాల్లో అంతర్జాతీయంగా ఇంధన వినియోగంలో, డిమాండ్ పెంచడంలో భారత్ కీలక శక్తిగా అవతరిస్తుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇంధన రక్షణకు చమురు ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య నిరంతర చర్చలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ఇది ఇంధన రంగంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించడంతో పాటుగా ఇంధన భద్రతను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. అప్పుడే ఇంధన సరఫరాలో అంతరాయాలు ఉండవని తెలిపారు.




### భారత్‌తో చర్చలు ఒపెక్‌కూ ముఖ్యమే!

మరోవైపు భారత్‌తో ఇంధన భాగస్వామ్యానికి ఒపెక్ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఒపెక్ సెక్రటరీ జనరల్ హైథమ్ తెలిపారు. భారత ఇంధన ప్రాధాన్యతలు, ఒపెక్ లక్ష్యాలకు చాలా దగ్గరగా ఉన్నాయని ప్రశంసించారు. ప్రపంచ ఇంధన వ్యవస్థలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని, రానున్న దశాబ్దాల్లో భారత్ ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. ఒపెక్ కూటమి, భారత్ మధ్య ఈ ఎనర్జీ డైలాగ్ 11 సంవత్సరాలుగా కొనసాగుతోందని హైథమ్ అల్ ఘైస్ గుర్తు చేశారు. ప్రపంచంలో పుట్టుకొస్తున్న సవాళ్లను పరిష్కరించడానికి భారత్ ఎప్పుడూ దౌత్య మార్గంలో పయనిస్తుందని, చర్చల కోసమే నిరంతరం ప్రోత్సహించడం సంతోషకరమని వ్యాఖ్యానించారు.

### 2015లో ప్రారంభమైన ఇంధన చర్చలు

భారత్- ఒపెక్ మధ్య ఎనర్జీ డైలాగ్‌ను (ఇంధన చర్చలు) తొలిసారి 2015లో దిల్లీలో ప్రారంభించారు. అప్పటి నుంచి ఉన్నత స్థాయిలో సమావేశాలు జరుగుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతిదారుల సమాఖ్యకు, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశమైన భారత్‌కు మధ్య సమన్వయం కోసం ఇదో చక్కటి వేదికగా పనిచేస్తోంది. ప్రస్తుతం అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొనగా చమురు మార్కెట్ స్తంభించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సప్లై చెయిన్‌లో అంతరాయాలు, పెరుగుతున్న డిమాండ్ వంటి ఎన్నో అంశాలు ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తు చమురు సరఫరాను మెరుగుపర్చడం, భద్రత కోసం సకాలంలో పెట్టుబడులు కూడా అవసరమని భారత్, ఒపెక్ అభిప్రాయపడ్డాయి. ఇక ప్రస్తుత 7వ విడత చర్చలు విజయవంతం కావడంతో తదుపరి 8వ ఉన్నత స్థాయి సమావేశాన్ని ఆస్ట్రియాలోని వియన్నాలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇంకా సమావేశానికి సంబంధించి తేదీలు ఖరారు చేయలేదు. వియన్నాలోనే ఒపెక్ ప్రధాన కార్యాలయం ఉంది.

# కావేరి నదీ జలాల వివాదంలో థర్డ్ పార్టీలు జోక్యం చేసుకోలేవు

కావేరీ జలాల్లో కర్ణాటకకు 70 టీఎంసీల నీటిని అదనంగా కేటాయించాలంటూ ఓ ప్రైవేట్ సొసైటీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. అంతర్రాష్ట్ర నీటి వివాదాల్లో థర్డ్-పార్టీలు లేదా సొసైటీలు జోక్యం చేసుకోలేవని న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఇలా సొసైటీల పిటిషన్లను విచారిస్తూ పోతే వివాదాలు ముగియవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కావేరి జలాలపై తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఇప్పటికే చట్టపరంగా పోరాడుతున్నాయన్న కోర్టు రెండు రాష్ట్రాల నదీ జలాల వివాదంలో ప్రైవేట్ సొసైటీలకు స్థానం లేదని తేల్చి చెప్పింది. నదీ జలాల కేటాయింపులపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే మాట్లాడే హక్కు ఉంటుదని పునరుద్ఘాటించింది. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కావేరి కేసుల నేపథ్యంలో కొత్త వ్యాజ్యాలకు తావులేదంటూ పిటిషన్ కొట్టేసింది. ఇదిలా ఉండగా, కావేరీ నీటి విడుదలపై కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే సుప్రీంకోర్టుకు తన వాదనను వినిపించింది. ఆగస్టు 31 నాటికి తమిళనాడుకు నిర్దేశించిన పరిమాణం కంటే ఎక్కువ నీటిని విడుదల చేసినట్లు కర్ణాటక తెలిపింది. కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (సీడబ్ల్యూఎంఏ) ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ, తమిళనాడు వైపు 9,000 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని కొనసాగిస్తున్నామని వెల్లడించింది. ఆగస్టు 25న సీడబ్ల్యూఎంఏ కీలక నిర్ణయం తీసుకుంది. కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ (సీడబ్ల్యూఆర్?సీ) చేసిన సిఫార్సును సమర్థిస్తూ, తమిళనాడుకు 15 రోజుల పాటు 9,000 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని కర్ణాటక నిర్ధారించాలని ఆదేశించింది. బిలిగుండ్లులో ఈ ప్రవాహాన్ని కొనసాగించాలని సూచించింది. ఈ నిర్ణయం సీడబ్ల్యూఎంఏ 56వ సమావేశంలో తీసుకున్నారు.

### నీటి బకాయిలపై తమిళనాడు అభ్యంతరం

అయితే కర్ణాటక నుంచి నీటి విడుదల విషయంలో తమకు రావాల్సిన వాటాలో లోటు ఏర్పడిందని తమిళనాడు ప్రభుత్వం చెబుతోంది. సీడబ్ల్యూఎంఏ దృష్టికి నీటి బకాయిల అంశాన్ని తీసుకెళ్లినా, ఆ విషయంలో ప్రత్యేకంగా ఎలాంటి ఆదేశాలు వెలువడలేదని తమిళనాడు తరఫు న్యాయవాదులు గత విచారణలో తెలిపారు. కావేరీ జలాల విడుదలపై తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వర్షాభావ పరిస్థితుల్లో తమకు రావాల్సిన నీటి వాటా అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలో కర్ణాటక నుంచి తక్షణమే నీటిని విడుదల చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది.

### ఇప్పటికే కొనసాగుతున్న న్యాయపోరాటం

ఆగస్టు 25న సుప్రీంకోర్టు తమిళనాడు ప్రభుత్వానికి, తన నీటి విడుదలకు సంబంధించిన ఫిర్యాదును సీడబ్ల్యూఎంఏ ముందు ప్రస్తావించుకోవచ్చని సూచించింది. ఆ తర్వాత సీడబ్ల్యూఎంఏ సమావేశమై 9,000 క్యూసెక్కుల ప్రవాహాన్ని 15 రోజుల పాటు కొనసాగించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కూడా కావేరీ నీటి పంపిణీ అంశంపై రెండు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. సెప్టెంబరు 18న తమిళనాడు ప్రభుత్వం మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించి కర్ణాటక నుంచి తమకు రావాల్సిన నీటి వాటాను విడుదల చేయాలని కోరింది. మేట్టూరు రిజర్వాయర్‌లో పరిమిత నీటి నిల్వ మాత్రమే ఉందని, అది సుమారు 30 రోజులకు సరిపడే స్థాయిలో ఉందని రాష్ట్రం పేర్కొంది. బ్రిటీష్ పాలనా కాలంలోనే కావేరి వివాదం మూలాలు ఉన్నాయి. 1892లో, తరువాత 1924లో అప్పటి మైసూర్ సంస్థానం, మద్రాస్ ప్రెసిడెన్సీ మధ్య రెండు కీలక ఒప్పందాలు జరిగాయి. దాని ప్రకారం దిగువన ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీ సాగునీటి అవసరాలకు ప్రాధాన్యం లభించిందని, ఎగువున ఉన్న మైసూర్ అభివృద్ధికి పరిమితులు విధించారని కర్ణాటక వాదిస్తోంది. కావేరీ నదీజలాల వివాదాన్ని పరిష్కారించడం కోసం 1990లో కేంద్ర ప్రభుత్వం కావేరి జల వివాద ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 17 ఏళ్ల విచారణ అనంతరం 2007లో ట్రిబ్యునల్ తుది నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే దీనిపై ఇరు రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కేసు సుప్రీంకోర్టుకు చేరింది.

## 'ఉగ్రవాదంపై ప్రకటనలు కావు చర్యలు ముఖ్యం'

సరిహద్దు ఉగ్రవాదంపై పాకిస్థాన్ విశ్వసనీయమైన చర్యలు తీసుకునే వరకు ఆ దేశం చేస్తున్న ప్రకటనలను ప్రపంచం నమ్మదని భారత్ స్పష్టం చేసింది. మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదం, బంగ్లాదేశ్, జపాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, అమెరికా తీసుకొస్తున్న చట్టం, నేపాల్‌లో వరదల్లో గల్లంతైన భారతీయులు గుర్తింపు వంటి అంశాల గురించి స్పందించారు. పాకిస్థాన్ డిఫెన్స్ ఫోర్సెస్ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ ఇటీవల ఉగ్రవాదాన్ని తుదముట్టిస్తామని, అందుకు తమ సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై భారత్ వైఖరి ఏంటి అని విలేకరులు ప్రశ్నించగా జైస్వాల్ స్పందించారు. పాకిస్థాన్ మాటలతో చెబితే సరిపోదని, తమ మాటలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, సరిహద్దు ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు అత్యంత నిబద్ధత చూపించాలని అన్నారు. ఆచరణాత్మకంగా విశ్వసనీయ చర్యలు తీసుకున్నప్పుడే అంతర్జాతీయ సమాజం పాక్ ప్రకటనల్ని నమ్ముతుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇదే సమయంలో పాకిస్థాన్ కొన్ని అంతర్జాతీయ న్యాయపరమైన నిర్ణయాల్ని తమకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటోందన్న ప్రశ్నపైనా జైస్వాల్ స్పందించారు. పాకిస్థాన్‌కు వాస్తవాల్ని వక్రీకరించడం, అబద్ధాలను ప్రచారం చేయడం అలవాటేనని అన్నారు. 'పాక్ మంత్రి చెబుతున్నట్లుగా అది పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ (గ్రాజూ) అధికారిక తీర్పు కాదు. అది చట్టవిరుద్ధంగా ఏర్పాటైన ఒక కోర్టు ఇచ్చిన తీర్పు. వాస్తవాల్ని దాచిపెట్టేందుకు పాక్ చేస్తున్న ఇది మరో ప్రయత్నం మాత్రమే.' అని జైస్వాల్ వివరించారు.

### అఫ్గాన్‌లో పాక్ దాడులు- ఖండించిన భారత్

మరోవైపు అఫ్గానిస్థాన్‌లోని కునార్, పక్తికా ప్రావిన్సులపై పాకిస్థాన్ చేపట్టిన వైమానిక దాడులను కూడా భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో పలువురు పౌరులు మరణించారని, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నామని జైస్వాల్ అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దాడులతో పాకిస్థాన్- ప్రాంతీయంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందని స్పష్టం చేశారు. అఫ్గాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు.

### బంగ్లాదేశ్‌తో సానుకూల సంబంధాల్ని కోరుకుంటున్నాం

ఇదే మీడియా సమావేశంలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలపై కూడా ఎంఈఏ తన వైఖరిని వెల్లడించింది. ఆ దేశంతో సానుకూల, నిర్మాణాత్మక, దీర్ఘకాల సంబంధాలను భారత్ కోరుకుంటోందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. జోధ్‌పూర్ వేదికగా సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 12 వరకు భారత వాయుసేన నిర్వహించనున్న తరంగ్ శక్తి వైమానిక విన్యాసాల్లో బంగ్లాదేశ్ కూడా పాల్గొనుండటం శుభ పరిణామమని అన్నారు. ఈ నేపథ్యంలోనే బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాల గురించి ప్రస్తావించారు. మరోవైపు జపాన్‌తో పార్లమెంటరీ స్థాయిలో పరస్పర చర్చలు కొనసాగుతున్నాయని ఎంఈఏ వెల్లడించింది. నేపాల్‌లో ఇటీవల ఘోర విపత్తులో పలువురు భారతీయులు కూడా గల్లంతయ్యారు. ఈ క్రమంలో గల్లంతైన భారతీయుల గుర్తింపు కోసం కేంద్రం ప్రయత్నాలు కొనసాగిస్తోందని వీజూూ స్పష్టం చేసింది. నేపాల్‌లో గల్లంతైన 275 మంది భారతీయులతో పాటు, భారత సంతతికి చెందిన వారి కోసం శోధిస్తున్నట్లు తెలిపారు. భారత ఫోరెన్సిక్ టీమ్ కాఠ్‌మాండూలోని ల్యాబ్‌లలో 3 వేల శాంపిల్స్ ఆధారంగా, 1200 డీఎన్ఏ ప్రొఫైల్స్‌ను రూపొందించిందని, దీనికి సంబంధించి పరిశోధన కొనసాగుతోందని పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్ సహా మరికొన్ని దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించేందుకు అమెరికా చట్టం తీసుకొస్తోంది. చట్టసభల ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం కూడా చేశారు. ఈ ప్రతిపాదిత చట్టంపైనా కేంద్రం తాజాగా స్పందించింది. ఈ చట్టానికి సంబంధించి భారత్ తన అభిప్రాయాన్ని ఇప్పటికే అమెరికా ప్రభుత్వానికి తెలియజేసిందని ఎంఈఏ తెలిపింది. ఈ చట్టం అమెరికా- భారత్ ద్వైపాక్షిక సంబంధాలపై, అంతర్జాతీయంగా చమురు మార్కెట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందని భారత్ స్పష్టం చేసిందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

## రామమందిరంలో 105 సార్లు విరాళాల చోరీ

అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కీలక విషయాలను గుర్తించింది. ఆలయంలోని నగదు లెక్కింపు గది నుంచి డబ్బును అనధికారికంగా తరలించడం లేదా దాచిపెట్టినట్లు 105 ఘటనలు గుర్తించినట్లు సిట్? తన నివేదికలో పేర్కొంది. ఈ నివేదికను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. నగదు వ్యవహారంలో అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతుండగా, విలువైన వెండి వస్తువులు, ఇతర విరాళాల విషయంలో మాత్రం తనిఖీల్లో ఎలాంటి తేడాలు గుర్తించలేదని నివేదిక వెల్లడించింది. ఆలయంలోని యాత్రికుల సౌకర్య కేంద్రం (పీఎఫ్?సీ)లో ఉన్న నగదు లెక్కింపు గది, ఇతర డిజిటల్ ఆధారాలను సిట్? పరిశీలించింది. సీసీటీవీ ఫుటేజీ, ఇతర డేటా విశ్లేషణలో నగదు లెక్కింపు గది నుంచి అనధికారికంగా డబ్బు తీసుకెళ్లడం లేదా దాచిపెట్టడం జరిగినట్లు భావిస్తున్న 105 సందర్భాలు బయటపడినట్లు నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న మరికొందరి సహకారం ఉన్నట్లు కూడా వెల్లడైనట్లు సిట్ తెలిపింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను గుర్తించినట్లు స్పష్టం చేసింది. నిందితుల బ్యాంకు ఖాతాల్లో జమ అయిన వివరాలు, వాటిలో వివరణ లేని మొత్తాలు, అనుమానితంగా అక్రమంగా సంపాదించిన డబ్బును పెట్టుబడిగా పెట్టినట్లు భావిస్తున్న స్థిర, చరాస్తుల వివరాలను కూడా సిట్ సేకరించింది.

### ఒక్కొక్క నిందితుడి పాత్రపై దర్యాప్తు

నగదు అక్రమంగా మళ్లించినట్లు అనుమానిస్తున్న ప్రతి వ్యక్తికి సంబంధించిన అంశాలను సిట్ విడిగా పరిశీలించింది. వారి ద్వారా ఎంత మొత్తం దుర్వినియోగానికి గురై ఉండొచ్చన్న అంచనాలను కూడా నివేదికలో పొందుపరిచినట్లు సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. నగదు లెక్కింపు, నిర్వహణ జరుగుతున్న సమయంలోనే లెక్కింపు గదిలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు సూచిస్తున్నాయని తెలిపింది. అక్రమ నగదు తరలింపు ఘటనల గుర్తింపుతో పాటు, సంబంధిత వ్యక్తులను గుర్తించడం, వారిని విచారించడం, అనుమానిత అక్రమ సొమ్ము ఎక్కడికి వెళ్లిందో గుర్తించడం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని సిట్? వెల్లడించింది.

### ఆర్థిక లావాదేవీలు, ఆస్తులపైనా నిఘా

దర్యాప్తులో భాగంగా నిందితుల ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నారు. బ్యాంకు రికార్డులు, విరాళాలకు సంబంధించిన వివరాలు, ఎలక్ట్రానిక్ ఆధారాలు, ఆర్థిక పత్రాలను పరస్పరం సరిపోల్చి చూస్తున్నట్లు సిట్ తెలిపింది. ఇప్పటివరకు 173 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు నివేదికలో వెల్లడించింది. వీరిలో రామమందిర ట్రస్ట్‌కు చెందిన అధికారులు, అకౌంటింగ్ సిబ్బంది, బ్యాంకు అధికారులు, భద్రతా సిబ్బంది, చార్టర్డ్ అకౌంటెంట్లు ఉన్నారు.

### 803 విలువైన వస్తువుల్లో వ్యత్యాసాలు లేవు

మరోవైపు, రామమందిరానికి అందిన విలువైన వస్తువుల విషయంలో సిట్ తనిఖీలు నిర్వహించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్‌లో భద్రపరిచిన 803 విలువైన వస్తువులను భౌతికంగా పరిశీలించినట్లు నివేదిక తెలిపింది. ఈ వస్తువులకు సంబంధించి టీసీఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా రూపొందించిన రసీదులను కూడా పరిశీలించారు. వాటికి సంబంధించిన రికార్డులు ట్రస్ట్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. లాకర్‌లోని వస్తువులను ప్రత్యక్షంగా తనిఖీ చేసిన అనంతరం, వాటిలో ఎలాంటి వ్యత్యాసాలు కనిపించలేదని సిట్ స్పష్టం చేసింది. రసీదులు జారీ చేయని మరో 86 విలువైన వస్తువులను కూడా విడిగా గుర్తించి భౌతికంగా తనిఖీ చేసినట్లు నివేదిక పేర్కొంది.

### 944 కిలోల వెండిపైనా పరిశీలన

రామమందిర ట్రస్ట్ వద్ద ఉన్న వెండి నిల్వలకు సంబంధించిన రికార్డులను కూడా సిట్ పరిశీలించింది. సుమారు 944.411 కిలోల వెండిని కరిగించేందుకు ట్రస్ట్, సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు పంపినట్లు నివేదికలో పేర్కొన్నారు. అదే సమయంలో సుమారు 200 కిలోల వెండి ఇటుకలు, మరో 38.288 కిలోల వెండి ఇటుకలు, వెండి హారం, చరణ్ పాదుక, రామచరితమానస్‌కు సంబంధించిన విరాళం వంటి అంశాలను కూడా సిట్ పరిశీలించింది. వీటి నిర్వహణలో ఎలాంటి వ్యత్యాసాలను గుర్తించలేదని దర్యాప్తు బృందం తెలిపింది. ఉత్తరప్రదేశ్ పోలీస్ ఐజీ కిరణ్ ఎస్ నేతృత్వంలో సిట్ ఈ దర్యాప్తును కొనసాగిస్తోంది.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# ప్రజలకు దసరా గిఫ్ట్..

తెలంగాణలోని అర్హులైన నిరుపేదలకు, లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రానున్న పండుగ సీజన్‌ను పురస్కరించుకుని అక్టోబర్ నెల నుంచే కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. దసరా పండుగకు ముందే అర్హుల చేతికి పెన్షన్ సొమ్ము అందేలా చూడాలని జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న లక్షలాది మందికి భారీ ఊరట లభించనుంది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులతో పాటు వివిధ వర్గాల నుంచి అందిన అర్జీల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. గడువులోగా లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయడానికి అవసరమైతే క్షేత్రస్థాయిలో అదనపు సిబ్బందిని నియమించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేసింది.




ముఖ్యంగా సమాజంలో ఆదరణ కోల్పోయిన ఒంటరి మహిళలు, వితంతువుల కేటగిరీలకు ఈ దఫాలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఏ ఒక్క అర్హురాలూ నిబంధనల పేరుతో నష్టపోకూడదని, వంద శాతం పారదర్శకంగా అర్హులందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వృద్ధాప్య, వికలాంగ, చేనేత, గీత కార్మికులు తదితర వర్గాల పెన్షన్ అర్జీలను కూడా వేగంగా పరిశీలించి ఆమోద ముద్ర వేయనున్నారు.

పండుగ వేళ పేద కుటుంబాల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అర్హుల ఎంపికలో ఎక్కడా రాజకీయ జోక్యం లేకుండా, కేవలం నిర్దేశిత నిబంధనలు, అర్హతల ఆధారంగానే లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేయాలని యంత్రాంగానికి స్పష్టమైన మార్గదర్శకాలు అందాయి. జిల్లా కలెక్టర్లు స్వయంగా మండలాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, దసరా నాటికి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు.

# రాజకీయ పోరుకు రణభేరి

-మొదటిపేజీ తరువాయి


షెడ్యూల్‌ను విడుదల చేశారు. ప్రస్తుత సభ్యులైన సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ కావడంతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన మైలురాయి.. సెప్టెంబర్ 28న విడుదల కానున్న పబ్లిక్ నోటీస్, ఫారం–18 ద్వారా ఓటర్ల నమోదు ప్రారంభం కావడం. గతంలో ఎంతమంది ఓటర్లు నమోదై ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్థానాల నిబంధనల ప్రకారం పాత ఓటర్ల జాబితా రద్దవుతుంది. ప్రతిసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. నవంబర్ 6 వరకు ఫారం–18 స్వీకరించి, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. అంటే, దాదాపు 7 లక్షల మందికి పైగా ఉండే అవకాశం ఉన్న పట్టభద్రుల ఓట్లలో.. ఎవరు ఎక్కువ మంది నిజమైన మద్దతుదారులను ఫారం–18 నింపి ఓటర్లుగా నమోదు చేయించగలుగుతారో, వారికే పోలింగ్ రోజు సగం విజయం ఖాయమవుతుంది.ఈసారి పట్టభద్రుల సమరం చతుర్ముఖ పోటీని తలపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్, డిఏ, పెన్షన్ అంశాలను ప్రధాన ప్రచారాస్త్రాలుగా మార్చుకుని నిరుద్యోగులు, ఉద్యోగుల ఓట్లను ఆకర్షించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ బలాన్ని నిరూపించుకోవడానికి కాంగ్రెస్ యంత్రాంగం క్షేత్రస్థాయి వరకు ఫారం–18 దరఖాస్తులను చేరవేసి రికార్డు స్థాయిలో ఓటర్లను నమోదు చేయించే పనిలో పడింది. అటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఇది అతిపెద్ద అగ్నిపరీక్ష. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తర్వాత గ్రాడ్యుయేట్ వర్గాల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలులో జాప్యం వంటి అంశాలను లేవనెత్తి విద్యావంతులను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది.



గతంలో గెలిచిన మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ సీటును నిలబెట్టుకోవడంతో పాటు నల్గొండ–వరంగల్–ఖమ్మంలోనూ బలమైన పోటీ ఇచ్చేందుకు కేటీఆర్, హరీష్ రావులు ప్రత్యేకంగా టీమ్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు బాధ్యతలను స్థానిక నేతలకు అప్పగిస్తున్నారు.మరోవైపు హైదరాబాద్, రంగారెడ్డి మరియు నల్గొండ పట్టభద్రుల స్థానాల్లో బీజేపీకి సంప్రదాయంగా బలమైన ఓటు బ్యాంకు ఉంది. విద్యావంతులు, ఐటీ నిపుణులు, ఆర్ఎస్ఎస్ అనుబంధ వర్గాల్లో ఆ పార్టీకి మంచి పట్టు ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న మైలేజ్‌తో పాటు రాష్ట్ర సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ అర్బన్ ప్రాంతాల్లో అత్యధికంగా ఆన్‌లైన్ ద్వారా ఓట్లను నమోదు చేయించే వ్యూహంతో బీజేపీ సమాయత్తమవుతోంది. దీనికి తోడు తీన్మార్ మల్లన్న, ఇతర స్వతంత్ర, యువజన సంఘాల నాయకులు కూడా బరిలోకి దిగుతుండటంతో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అత్యంత ఉత్కంఠభరితంగా మారనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి 'అభ్యర్థి ఇమేజ్' ఎంత ముఖ్యమో.. 'ఓటర్ల నమోదు డిజైన్' అంతకంటే వెయ్యింతలు ముఖ్యం. డిగ్రీ సర్టిఫికేట్లు సేకరించి, గెజిటెడ్ అటెస్టేషన్ చేయించి, గడువులోగా ఫారం–18 అధికారులకు చేరేలా ఏ పార్టీ యంత్రాంగం నెట్‌వర్క్‌ను పక్కాగా నడుపుతుందో.. ఆ పార్టీయే మార్చి 2027 పట్టభద్రుల పోరులో విజేతగా నిలుస్తుంది.

# నల్లేరు మీద నడక అవుతుందా... కొత్త అభ్యర్థా

**హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లారు దానం నాగేందర్. అయితే ఆయన మొదట సుప్రీంకోర్టుకు వెళ్లనని ఖైరతాబాద్ ఉపఎన్నికను నేరుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కానీ ఓ చాయిస్ ఉన్నప్పుడు ఎందుకు వదులుకోవడం ఆయన పిటిషన్ వేశారు కానీ..సుప్రీంకోర్టులో ఊరట లభించడం కష్టమేనన్న అభిప్రాయంబలంగా ఉంది. చట్టపరంగా అనర్హత వేటు పడినప్పటికీ, తదుపరి జరిగే ఉపఎన్నికలో పోటీ చేయకుండా నిరోధించే నిబంధన ఏదీ లేదు కాబట్టి దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. ఈ పరిణామంతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యం కాగా, ఇక్కడ రాజకీయ పరిస్థితులు పూర్తిగా దానం నాగేందర్ చుట్టూనే తిరుగుతున్నాయి.ఖైరతాబాద్ నియోజకవర్గ చరిత్రను పరిశీలిస్తే.. పార్టీల సిద్ధాంతాల కంటే దానం నాగేందర్ వ్యక్తిగత ప్రభావమే ఇక్కడ ఎక్కువ పనిచేస్తుందని స్పష్టమవుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏవైనా సరే.. నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, డివిజన్ స్థాయి నేతలతో ఆయనకు దశాబ్దాలుగా ఉన్న ప్రత్యక్ష పరిచయాలు, బలమైన అనుచరగణమే ఆయన ప్రధాన బలం. ఖైరతాబాద్‌లో ప్రత్యేకంగా ఏ ప్రతిపక్ష పార్టీకీ బలమైన సంస్థాగత క్యాడర్ నిర్మాణం లేకపోవడంతో, దానం నెట్‌వర్కే ప్రధాన శక్తిగా నిలుస్తోంది. ఇక పార్టీల సమీకరణాల పరంగా చూస్తే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఖైరతాబాద్‌తో సంప్రదాయబద్ధంగా పాత ఓటుబ్యాంకు ఉంది. దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగినప్పుడు.. ఆయన వ్యక్తిగత ఇమేజ్, బస్తీల్లో ఉన్న పట్టుకు తోడు కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటుబ్యాంకు, శ్రేణులు ఏకమవుతాయి. దీనికి తోడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల హోదా తోడవటం దానం నాగేందర్‌కు ఉపఎన్నికలో భారీ అడ్వాంటేజ్‌గా మారే అవకాశం ఉందనేది పొలిటికల్ ట్రెండ్స్ చెబుతున్నాయి.ఈ పరిస్థితి ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు అతిపెద్ద సవాలుగా మారింది. ఖైరతాబాద్‌లో స్థానికంగా దానం స్థాయి బలమైన, నియోజకవర్గమంతా తెలిసి ఉన్న ప్రత్యామ్నాయ నాయకుడు బీఆర్ఎస్‌కు లేకపోవడం పెద్ద లోటు. గతంలో దానంను నమ్ముకునే అక్కడ బీఆర్ఎస్ రాజకీయం నడిచింది. ఇప్పుడు ఆయననే ఎదుర్కొని నిలబడటానికి బలమైన లోకల్ క్యాడర్, సమర్థుడైన అభ్యర్థి దొరకడం గులాబీ పార్టీకి కత్తిమీద సాము లాంటిదే. ప్రభుత్వ బలం, దానం పర్సనల్ క్యాడర్‌ను తట్టుకుని పోరాడటం బీఆర్ఎస్‌కు అంత తేలికైన విషయం కాదుమరోవైపు భారతీయ జనతా పార్టీ పరిస్థితి కూడా ఇక్కడ ఏమంత ఆశాజనకంగా లేదు. గతంలో తెలుగుదేశం పార్టీ తో పొత్తు ఉన్న సమయంలో మాత్రమే బీజేపీ ఈ నియోజకవర్గంలో విజయం సాధించగలిగింది. ఆ తర్వాత ఒంటరిగా పోటీ చేసిన ప్రతిసారి డిపాజిట్ కోల్పోవడం లేదా నామమాత్రపు ఓట్లకే పరిమితమవ్వడం జరిగింది.



నగర పరిధిలో ఉనికి ఉన్నప్పటికీ, ఖైరతాబాద్‌లోని స్థానిక బస్తీ ఓటర్లను ఆకట్టుకునే స్థాయి బలమైన కేడర్ గానీ, అభ్యర్థి గానీ బీజేపీకి కూడా పెద్దగా అందుబాటులో లేరు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమైన వేళ, మిగిలిన ప్రతిపక్ష పార్టీల వద్ద గట్టి అభ్యర్థులు, బలమైన క్యాడర్ లేకపోవడం దానం నాగేందర్‌కు ప్లస్ పాయింట్‌గా మారుతోంది. చట్టపరమైన తీర్పు దానంకు ప్రతికూలంగా వచ్చినా, ప్రజాక్షేత్రంలో మాత్రం అధికార పార్టీ బలం, తన సొంత ఇమేజ్, స్థానిక బస్తీ ఓటర్ల మద్దతుతో ఆయన మరోసారి విజయం సాధించే అవకాశాలే మెండుగా ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలి

-మొదటిపేజీ తరువాయి

మంచి భోజనం అందిస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అత్యాచార బాధితులకు పరిహారాన్ని గ్రీన్‌ఛానల్ ద్వారా విడుదల చేయిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలను చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను ఇప్పటికీ మరిచిపోలేదని, 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్?లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్?తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్‌లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానని వెల్లడించారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదని, పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించాలని సీఎం కోరారు. రాజకీయాలకి అతీతంగా ఈ వర్గాల అభివృద్ధి చేసుకుందమని, ఈ ప్రభుత్వం మీది మీ కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు..

-మొదటిపేజీ తరువాయి

అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న సీఎం.. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించి, వాటిని జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండటంతో పాటు సమీపంలోని ప్రధాన రహదారులతో అనుసంధానమయ్యేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

వివిధ శాఖలు విడివిడిగా పనులు చేపట్టడం వల్ల సమన్వయ లోపంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. విద్యుత్, ఆర్అండ్‌బీ, తాగునీటి సరఫరా, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బీఎస్ఎన్ఎల్ అధికారులతో కూడా చర్చించాలని సూచించారు. అన్ని పనులను ఏకకాలంలో చేపట్టేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని విమానాశ్రయాల మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సిన పరిస్థితి ఉంటే.. విమానాశ్రయ ప్రాంగణంలో లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి నీటి ప్రవాహాలను మళ్లించే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

అనంతరం ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను సీఎం పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. డిజైన్లలో పలు మార్పులను కూడా సూచించారు.

ఇప్పటికే వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ పూర్తయినట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదిలాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల టెర్మినల్‌తో పాటు కార్గో, ఎంఆర్ఓ, హ్యాంగర్ వంటి సదుపాయాల ఏర్పాటుపైనా ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

వంతెనపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు.

### సహాయక బృందాలను సిద్ధం చేయాలి

మున్సిపల్ కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లను ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అప్రమత్తం చేశారు. సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రోడ్లు, జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్?రెడ్డి ఆదేశించారు.

### అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గణేశ్ నిమజ్జనాల దృష్ట్యా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఇబ్బందులు రాకుండా చూడాలని తెలిపారు. అత్యవసర ప్రయాణాలు మినహా మిగిలిన వాటిని వాయిదా వేసుకోవాలని సూచించారు.

### ఆరెంజ్ హెచ్చరికలు జారీ

వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. నేడు 8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. భూపాలపల్లి, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## థియేటర్ల బిజినెస్‌లోకి మెగా ఫ్యామిలీ

**హైదరాబాద్ :** టాలీవుడ్ టాప్ హీరోలలో కొంత మంది థియేటర్ బిజినెస్‌లో అడుగు పెట్టారు. తమ పేరుతో మల్టీప్లెక్స్‌లు కట్టారు. సూపర్ స్టార్ మహేష్ బాబుకు 'ఏఎంబీ', ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఏమో 'ఏఏఏ', మాస్ మహారాజా రవితేజ 'ఏఆర్‌టీ' అంటూ ప్రేక్షకులకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి మల్టీప్లెక్స్‌లు కట్టారు. అల్లు ఫ్యామిలీ కోకాపేట్‌లో 'అల్లు సినిమాస్' నిర్మించింది. ఇప్పుడు ఈ లిస్టులో మెగాస్టార్ చిరంజీవి అడుగు పెడుతున్నారు. గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయ్యారు.హీరోలు అందరితో మల్టీప్లెక్స్ వ్యాపారంలో భాగస్వామిగా ఉన్న ఏసియన్ సినిమాస్ సంస్థతో చిరంజీవి కూడా థియేటర్ వ్యాపారంలో అడుగు పెట్టేందుకు రెడీ అయ్యారు. ప్రపంచంలోనే అత్యంత భారీ సినిమా స్క్రీన్‌ను హైదరాబాద్ సిటీలో ఏర్పాటు చేయడానికి రెడీ అవుతున్నారు. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని పూలర్ ప్రాంతంలో ఉన్న 'రాయల్ సినిమాస్ 14 ఐమాక్స్ డ్యూయల్ లేజర్' స్క్రీన్ ప్రస్తుతానికి ప్రపంచంలోనే అతి పెద్ద స్క్రీన్. ఆ రికార్డు దాని పేరిట ఉంది. ఆ స్క్రీన్ 101 అడుగుల వెడల్పు, 76.2 అడుగుల ఎత్తుతో ఉంటుంది. ఆ థియేటర్ దాదాపు 7,696 చదరపు అడుగుల భారీ వైశాల్యంలో విస్తరించి ఉంది. అంతే కాదు... ఆ థియేటర్‌లో 363 రెక్లైనర్ సీట్లు ఉన్నాయి. హైదరాబాద్‌లో అంత కంటే పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేయడానికి చిరంజీవి – ఏసియన్ సినిమాస్ సంస్థ రెడీ అవుతోందని సమాచారం.

# బిజినెస్

## స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ గార్డుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం.. అలాంటి వాటిపై నిషేధం



ఏ కొత్త మొబైల్ ఫోన్ కొన్నా స్క్రీన్ గార్డ్ లేదా స్క్రీన్ ప్రొటెక్షన్ వేయించుకోవడం కామన్. ఈ స్క్రీన్ గార్డ్స్ రోడ్డు పక్కన ఎక్కడంటే అక్కడ, తక్కువ ధరలో దొరుకుతాయి. వాటిలో చాలా వరకు క్వాలిటీ తక్కువ. దీంతో అనేకసార్లు వినియోగదారులు మోసపోతుంటారు. అయితే, ఇకపై లో క్వాలిటీ, చీప్ స్క్రీన్ ప్రొటెక్టర్లు, స్క్రీన్ గార్డ్స్ మార్కెట్లో ఉండవు. ఎందుకంటే, ఇలాంటి తక్కువ నాణ్యత కలిగిన స్క్రీన్ ప్రొటెక్టర్లు, స్క్రీన్ గార్డులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిర్ణయం వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమలు కానుంది. తగిన ప్రమాణాలు పాటించని వాటిపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఈ మేరకు స్క్రీన్ ప్రొటెక్టర్లను కూడా కేంద్రం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) కిందకు తీసుకొచ్చింది. అంటే.. దీని పరిధిలో ఉన్న ఉత్పత్తులు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కనీస నాణ్యత, భద్రతా ప్రమాణాలు పాటించాలి. దీనిపై తాజాగా కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 21, సోమవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం ఇకపై స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ప్రొటెక్టర్లు తయారు చేసే సంస్థలు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్స్ గూడ్స్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. బీఐఎస్ రూపొందించిన నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. ఏప్రిల్ 1 నుంచి విక్రయించబోయే స్క్రీన్ గార్డులు ఈ నాణ్యతను కలిగి ఉండాలి. ఇప్పటికిప్పుడు వీటిపై నిషేధం ఉండదు. కంపెనీలు తమ తయారీని మార్చుకునేందుకు, కొత్తవి, నాణ్యమైనవి తయారు చేసేందుకు, ఉన్న వాటిని విక్రయించేందుకు ఇంకా ఆరు నెలల గడువు ఉంది. కేంద్రం రూపొందించిన రూల్స్ ప్రకారం.. ప్రతి గ్లాస్ తగిన నాణ్యత కలిగి ఉండాలి. అలాగే, స్క్రీన్ విజిబుల్‌గా ఉండాలి. ప్యాకేజింగ్‌కు సంబంధించిన వివరాలు ఉండాలి. బ్లూ లైట్ ఫిల్టరింగ్, యాంటీ గ్లేర్, ప్రైవసీ వంటి ఫీచర్లు కలిగి ఉండాలి. ఈ నిర్ణయం అమలైతే వినియోగదారులకు క్వాలిటీ కలిగిన మొబైల్ స్క్రీన్ గార్డులు మాత్రమే మార్కెట్‌లో లభిస్తాయి.

## భారత్ కేంద్రంగా సీఎంఎఫ్.. నథింగ్ కీలక నిర్ణయం!



స్మార్ట్ డివైజ్‌ల కంపెనీ నథింగ్ తమ అనుబంధ సంస్థ సీఎంఎఫ్‌ని విడదీసి పూర్తి స్థాయి స్టాండెలోన్ భారతీయ కంపెనీగా రిజిస్టర్ చేయనున్నట్లు వెల్లడించింది. ఇందులో మెజారిటీ షేర్‌హోల్డర్లు భారతీయులే ఉంటారని సంస్థ సీఈవో కార్ల్ పే వెల్లడించారు. నథింగ్‌లో భాగమైన సీఎంఎఫ్ అందుబాటు ధరలో, మీడియం రేంజ్ స్మార్ట్ ఫోన్లను తయారు చేస్తోంది. త్వరలో భారత్ ప్రధాన కేంద్రంగా ఈ కంపెనీ తన సొంత టీమ్, పరిశోధన–అభివృద్ధి కార్యకలాపాలు సాగిస్తుందని కార్ల్ తెలిపారు. ఇందులో నథింగ్ సంస్థ షేర్‌హోల్డరుగా, భాగస్వామిగా కొనసాగుతుందని వివరించారు. వన్‌ప్లస్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌ని స్థాపించిన కార్ల్ .. ఆ తర్వాత దాన్నుంచి వైదొలిగి 2020లో నథింగ్ పేరిట స్మార్ట్ డివైజ్‌ల బ్రాండ్‌ను ఏర్పాటు చేశారు. లండన్ కేంద్రంగా పనిచేసే ఈ కంపెనీ ఏడాది క్రితం భారత్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ ఆప్టీమస్ ఇన్‌ఫ్రాకామ్‌తో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసింది. ఇరు సంస్థలు 100 మిలియన్ డాలర్లపైగా (అప్పటి రూపాయి మారకం విలువ ప్రకారం సుమారు రూ. 887 కోట్లు) ఇన్వెస్ట్ చేయనున్నట్లు ప్రకటించాయి. 2028 నాటికి ఇది 1,800 ఉద్యోగాలు కల్పిస్తుందనే అంచనాలు ఉన్నాయి.

# చర్చలు విఫలం.. సమ్మెకు వెళ్లనున్న బ్యాంకు సంఘాలు



దిల్లీ: వారానికి ఐదు రోజుల పని విధానంతో పాటు పలు డిమాండ్ల పరిష్కారం కోరుతూ బ్యాంకు యూనియన్లు మరోసారి సమ్మెకు సిద్ధమవుతున్నాయి. సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నాయి. ఆర్థిక శాఖ సూచన మేరకు డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో మంగళవారం జరిపిన చర్చలు విఫలం కావడంతో దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధమవుతున్నట్లు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకటించింది. బ్యాంకు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ఐదు రోజుల పని అంశం కూడా ప్రస్తుతం పరిశీలనలో ఉందని చర్చల సందర్భంగా ప్రభుత్వం పేర్కొంది. అయితే, వారానికి 5 రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టాలన్న తమ డిమాండ్ దిశగా సానుకూల పరిణామాలు కనిపిస్తే అప్పుడు సమ్మె వాయిదా గురించి పరిశీలిస్తామని యూఎఫ్‌బీయూ ప్రకటించింది. మరోవైపు సమ్మెకు ముందు శని, ఆదివారాలు బ్యాంకులు తెరుచుకోవు. 28 నుంచి 30 వరకు సమ్మె కారణంగా మూతపడనున్నాయి. దీంతో మొత్తం ఐదు రోజులు పాటు బ్యాంకు సేవలకు ఆటంకం కలగనుంది. ఈ నెల సెప్టెంబర్ 11న కూడా బ్యాంకు యూనియన్లు సమ్మె నిర్వహించిన సంగతి తెలిసిందే.

## నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..!




దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ నష్టాలతో ముగిశాయి. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న నిఫ్టీ లాభాల జోరుకు బ్రేక్ పడింది. ప్రధానంగా ఐటీ ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు నష్టా ల్లోకి జారాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్ సెంటిమెంట్ బలహీనపడింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 329.91 పాయింట్లు (0.44 శాతం) నష్టపోయి 74,529.08 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 85.30 పాయింట్లు (0.36 శాతం) క్షీణించి 23,329.00 వద్ద ముగిసింది. నాలుగు రోజుల వరుస లాభాల తర్వాత ఇన్వెస్టర్లు హెవీవెయిట్ షేర్లలో లాభాలను స్వీకరించడం మార్కెట్లపై ప్రభావం చూపింది. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఐటీ ఇండెక్స్ అత్యధికంగా నష్టపోయింది. దీనితోపాటు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. మరోవైపు మీడియా, రియల్ ఎస్టేట్, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. ఈ రంగాల సూచీలు లాభాల్లో ముగియడంతో మార్కెట్ నష్టాలు కొంతమేర పరిమితమయ్యాయి. నిఫ్టీలో ట్రెంట్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బ్రాడర్ మార్కెట్‌లో కూడా బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.08 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.23 శాతం స్వల్పంగా నష్టపోయాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు కొన్ని రంగాల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుని ఇతర రంగాల్లోకి మళ్లిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## టాటా సియెరా డార్క్ ఎడిషన్ లాంచ్




టాటా సియెరా ఎస్‌యూవీకి స్టైలిష్ లుక్ జోడిస్తూ టాటా.కార్స్ 'డార్క్ ఎడిషన్'ను విడుదల చేసింది. పూర్తిగా బ్లాక్ థీమ్‌తో రూపొందించిన ఈ కొత్త వెర్షన్ ప్రారంభ ధర రూ.13.99 లక్షలుగా ఉంది. బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. డెలివరీలు వచ్చే నెలలో మొదలయ్యే అవకాశం ఉంది. సియెరా డార్క్ ఎడిషన్ ప్యూర్ ఎల్, ప్యూర్ ఎల్ (ఓ), ప్యూర్ ప్లస్ ఎల్, అడ్వెంచర్ ప్లస్ ఎల్, అకంప్లిష్డ్, అకంప్లిష్డ్ ప్లస్ వేరియంట్లలో ఇది అందుబాటులో ఉంటుంది. బయట బ్లాక్ థీమ్‌ను కొనసాగించగా.. ఇంటీరియర్‌లో బ్లాక్--వైలెట్ థీమ్‌ను ఇచ్చారు. పర్పుల్ క్రోమ్ యాక్సెంట్లు సియెరా డార్క్ ప్రత్యేకతను మరింత పెంచుతాయి.

# జపాన్ పోరాటం సరిపోలె.. చరిత్రాత్మక టీ20లో భారత్ జయభేరి.!




ఆసియా క్రీడల నడుమ దౌత్య బంధానికి ప్రతీకగా జరిగిన చరిత్రాత్మక టీ20 మ్యాచ్‌లో టీమిండియా విజయంతో మురిసింది. భారత్, జపాన్ 75 ఏళ్ల ఆత్మీయతకు సాక్షిగా నిలిచిన ఈ ఏకైక మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ సేన ఏదో అలా గెలుపొందింది. ఇరవై ఓవర్ల ఆట అనుకున్నప్పటికీ.. వర్షం కారణంగా ఐదు ఓవర్లే సాధ్యపడగా రెండు పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును ఓడించింది మెన్ ఇన్ బ్లూ. పద్దెనిమిదో ఆసియా క్రీడలు కొనసాగుతున్న వేళ.. భారత్, జపాన్ ఏకైక టీ20 ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరుదేశాల మధ్య 75 ఏళ్ల దౌత్య సంబంధాలకు ప్రతీకగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు రెండు పరుగుల తేడాతో విక్టరీ కొట్టింది. కంటోలోని సనోలో ఉన్న సనో ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో మంగళవారం పూర్తి ఓవర్ల ఆటకు వర్షం అడ్డుపడింది. తడి ఔట్‌ఫీల్డ్ కారణంగా అంపైర్లు, రిఫరీ 5 ఓవర్లు ఆడించారంతే. ఇంకే ముంది జపాన్ బౌలర్లను మనోళ్లు బెంబేలెత్తిస్తారనుకుంటే.. అఫ్గనిస్థాన్‌పై ఆఖరి టీ20లో మెరుపు సెంచరీ బాదిన ఓపెనర్ అభిషేక్ శర్మ(0) డకౌటయ్యాడు.

### అయ్యర్ ఒక్కడే..

మరో ఓపెనర్ సంజూ శాంసన్(9)ను ఇబ్రహీం తకహాశీ వెనక్కి పంపాడు. అనంతరం.. ఇషాన్ కిషన్(3) సైతం తేలిపోయినా.. అయ్యర్(16) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా ప్రత్యర్థికి 32 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిండియా. ఆపై వాషింగ్టన్ సుందర్(2–13) విజృంభణతో జపాన్ బ్యాటర్లు క్రీజులో నిలవలేదు. ఓపెనర్ పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. ఫలితంగా ఆతిథ్య జట్టు ఐదు ఓవర్లలో4 వికెట్ల నష్టానికి 32 పరుగులకే పరిమితమైంది. అయితే.. ఈ మ్యాచ్‌లో జపాన్‌లో క్రికెట్ విస్తరణకు కీలక అడుగు పడినట్లైంది. ఇరుదేశాల ద్వైపాక్షిక బంధానికి గుర్తుగా నిర్వహించిన ఈ మ్యాచ్‌పై జపనీయులు ఆసక్తి కనబరిచారు. దాంతో.. రాబోయే రోజుల్లో జపాన్ క్రికెట్‌కు మహర్దశ వచ్చే అవకాశముందంటున్నారు విశ్లేషకులు.

## ఏషియన్ గేమ్‌లో ఇండియాకు తొలి స్వర్ణం.. టీ20 ఫైనల్ మ్యాచ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన మహిళల క్రికెట్ జట్టు

ఆసియా క్రీడలు 2026 మహిళల క్రికెట్‌ఫైనల్లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. నిషిన్‌లోని కోరోగీ స్పోర్ట్స్ పార్క్‌లో శ్రీలంకతో జరిగిన స్వర్ణ పతక ఫైనల్ పోరులో పోరులో టీమిండియా విజయం సాధించింది. శ్రీలంక జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 147 పరుగుల భారీ తేడాతో గెలిచిన హర్మన్ ప్రీత్ సేన 2022 తర్వాత మరోసారి గోల్డ్ మెడల్ గెలుచుకుంది. 217 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంక జట్టు కేవలం 15.4 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 69 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు భారత్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆసియా క్రీడల మహిళల క్రికెట్‌లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఇందులో స్మృతి మంధాన (79), రిచా ఘోష్ అజేయంగా (49), షఫాలీ వర్మ (48) పరుగులు చేశారు. మంధాన, షఫాలీ తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మంధాన 45 బంతుల్లో ఆడిన ఈ ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌తో ఆమె మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో 11,000 పరుగులు కూడా పూర్తి చేసుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 19 పరుగులు చేసింది. శ్రీలంక తరఫున సుగంధికా కుమారి, కవిషా దిల్హారి, చాముది ప్రభోద ఒక్కో వికెట్ తీశారు.



# స్పోర్ట్స్

## డెబ్యూ మ్యాచ్‌లో అదరగొట్టిన లంక బౌలర్.. ఇంగ్లండ్ ఆలౌట్



చెస్టర్–లీ–స్ట్రీట్ వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి వన్డేలో ఇంగ్లండ్ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లు ఆడకుండానే 48.1 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (67) అర్ధసెంచరీతో రాణించగా, విల్ జాక్స్ (46 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడగా, జో రూట్ (44) రాణించాడు. లంక బౌలర్లలో డెబ్యూ ఆటగాడు సచిందు కొలంబగె, అసితా ఫెర్నాండో చెరో 3 వికెట్లు పడగొట్టగా, దునిత్ వెల్లలాగె, చమీర, మదుషంక తలా ఒక వికెట్ తీశారు. కాగా అరంగేట్రం మ్యాచ్‌లోనే సచిందు తన బౌలింగ్‌తో అదరగొట్టాడు. జో రూట్, బట్లర్ (31), జేమీ ఓవర్టన్ (8) వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ముఖ్యంగా జో రూట్‌ను అర్ధసెంచరీ చేయకుండా అడ్డుపడిన సచిందు ఒక అరుదైన ఫీట్ సాధించాడు. 2018లో లంక బౌలర్ చేతిలో ఫిఫ్టీ చేయకుండా వెనుదిరిగిన రూట్.. మళ్లీ 8 ఏళ్ల తర్వాత హాఫ్ సెంచరీ చేయకుండా ఔటయ్యాడు. ఈ గ్యాప్‌లో లంకతో ఆడిన ప్రతీ మ్యాచ్‌లో రూట్ కనీసం అర్ధశతకం సాధించడం ఇక్కడ చెప్పుకోవాల్సిన అంశం.

# ఏడాదిగా సోషల్ మీడియాకు దూరంగా ఐశ్వర్య లక్ష్మి

## వాటితో విసిగిపోయానంటూ కామెంట్..!

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య లక్ష్మి గత ఏడాది కాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నారు. సాధారణంగా సినీ తారలు తమ సినిమాల ప్రచారం, వ్యక్తిగత విషయాలు, అభిమానులతో అనుసంధానం కోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగిస్తుంటారు. అయితే ఐశ్వర్య లక్ష్మి మాత్రం అందుకు భిన్నంగా సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. తాజాగా తన నిర్ణయం వెనుక ఉన్న కారణాలను ఆమె వెల్లడించారు.సోషల్ మీడియాను పూర్తిగా వదిలేస్తానని తాను ఎప్పుడూ ఊహించలేదని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. మొదట కొంతకాలం మాత్రమే సామాజిక మాధ్యమాలకు విరామం తీసుకుని, ఆ తర్వాత మళ్లీ తిరిగి రావాలని భావించానని చెప్పారు. అయితే కాలం గడిచే కొద్దీ సోషల్ మీడియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనించిన తర్వాత తిరిగి రావాలనే ఆలోచనను విరమించుకున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఏఐ ఆధారిత కంటెంట్ విపరీతంగా పెరగడం, దాన్ని ఉపయోగించి కొందరు చేస్తున్న అసభ్యకరమైన ఎడిటింగ్ తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో ఇలాంటి కంటెంట్ పెరుగుతుండటం తనకు నచ్చలేదని, చివరకు మానసిక ప్రశాంతత కోసం పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఉన్న సమయంలో కామెంట్లు, పర్సనల్ మెసేజెస్ తాను చదివేదాన్నని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. అయితే వాటిని పదేపదే చదవడం వల్ల తనపై ప్రతికూల ప్రభావం పడేదని చెప్పారు. కొన్నిసార్లు ప్రపంచమంతా తనకు వ్యతిరేకంగా ఉందనే భావన కలిగేదని వెల్లడించారు. ముఖ్యంగా ప్రతికూల వ్యాఖ్యలు మనకు తెలియకుండానే మన ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక దశలో తనను ఎవరూ ఇష్టపడరనే భావన కూడా కలిగిందని తెలిపారు. అందుకే సోషల్ మీడియా నుంచి దూరంగా ఉండటం తనకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చిందని చెప్పారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల తన జీవితంలో ఎంతో స్వేచ్ఛ లభించినట్లు అనిపిస్తోందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చాలా సంతోషంగా ఉన్నానని, సామాజిక మాధ్యమాల్లో ఉండకపోవడం వల్ల తనకు ఎలాంటి అసంతృప్తి లేదని తెలిపారు. తాను మళ్లీ సోషల్ మీడియాలోకి రావాలని తన నిర్వాహకులు సూచించిన విషయాన్ని కూడా ఆమె వెల్లడించారు. సోషల్ మీడియా ఖాతాను తిరిగి ప్రారంభించకపోతే ఆర్థికంగా చాలా నష్టపోతానని వారు చెప్పినట్లు తెలిపారు. అయితే డబ్బు కంటే తనకు లభిస్తున్న మానసిక ప్రశాంతతే ముఖ్యమని వారికి చెప్పినట్లు ఐశ్వర్య లక్ష్మి వెల్లడించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండటంతో బ్రాండ్ ప్రచారాల విషయంలో కూడా కొన్ని అవకాశాలను వదులుకోవాల్సి వస్తుందని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. తాను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయలేనని స్పష్టం చేశారు. అయితే సోషల్ మీడియాలో ప్రచారం చేయకపోయినా ప్రజలు తనను సినిమాల ద్వారానే గుర్తుపెట్టుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.



# ఊరిలో ఒక నక్క ఉండేది.. బాలకృష్ణ వాయిస్‌తో ఫహద్ ఫాసిల్ 'డోన్ట్ ట్రబుల్ ది ట్రబుల్' ట్రైలర్



మాలీవుడ్ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాసిల్ హీరోగా నటిస్తున్న తెలుగు డెబ్యూ ఫిల్మ్ ఇశీత్' ్ఠతీశీబఎ్రీవ్ ష్ట్రవ ్ఠతీశీబఎ్రీవ. ఫాంటసీ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రాన్నిబాహుబలి ఫేం ఆర్కా మీడియా వర్క్స్ తెరకెక్కిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. శశాంక్ యేలేటి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఊరిలో ఒక నక్క ఉండేది.. దానికి రెండు విషయాలు చాలా బాగా తెలుసు.. ఒకటి డబ్బులు.. రెండోది ట్రబుల్ అంటూ బాలకృష్ణ వాయిస్ ఓవర్‌తో షురూ అయింది ట్రైలర్. ఎక్కడ డబ్బులున్నా అది వాసనతో పసిగట్టేసేది.. ఎక్కడ ట్రబుల్ ఉన్నా అది తప్పించుకుని పారిపోయేది.. ఒక రోజు డబ్బులు, ట్రబుల్ ఒకేసారి ఎదురయ్యాయి. నక్కకు డబ్బులు మాత్రమే కనిపించాయి.. కానీ దాని పక్కనే ట్రబుల్ కనిపించలేదు.. అంటూ సాగుతున్న ట్రైలర్ ఫహద్ ఫాసిల్‌తోపాటు సారా పాలేకర్ మధ్య సన్నివేశాలతో కొంచెం ఫన్, కొంచెం సీరియస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఆర్కా మీడియా వర్క్స్, ఎస్ ఎస్ రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ ్ఠాష్ట్రశీఖఅస్త్ర దీబంఱఅవం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఎస్ఎస్ రాజమౌళి సమర్పిస్తున్న ఈ మూవీకి కాలభైరవ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 2న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా ఈ మూవీని విడుదల చేస్తున్నారు.



# మరోసారి విజయ్ దేవరకొండ-రష్మిక జోడీ మ్యాజిక్..

## 'రణబాలి' నుంచి 'ఏందయ్యా స్వామి' పాట విడుదల

టాలీవుడ్‌లో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన జోడీల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట మరోసారి 'రణబాలి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'ఏందయ్యా స్వామి' అనే పూర్తి పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఏందయ్యా స్వామి' పాటకు అజయ్--అతుల్ సంగీతం అందించారు. పల్లెటూరి జానపద శైలికి ఆధునిక మెలోడీ స్వరాలను జోడిస్తూ పాటను ప్రత్యేకంగా రూపొందించారు. మొదటిసారి వినగానే శ్రోతలను ఆకట్టుకునేలా సంగీతాన్ని తీర్చిదిద్దారు. పాటలోని సాహిత్యం కూడా గ్రామీణ ప్రేమ, భావోద్వేగాలను ప్రతిబింబించేలా సాగుతుంది. "ఏందయ్యా స్వామి.. ఇంతగా గాస్తాంది.. ఎన్నెలా ఊపేస్తా ఉంది" అంటూ సాగే పదాలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే పదజాలం, జానపద బాణీ, మెలోడీ కలయిక పాటకు ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నాయి. ఈ పాటలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో ఈ జోడీకి వచ్చిన ఆదరణ నేపథ్యంలో.. 'రణబాలి'లో వీరిద్దరినీ కలిసి చూడటంపై అభిమానుల్లో మొదటి నుంచే ఆసక్తి ఉంది. తాజాగా విడుదలైన పాటలో వీరిద్దరి మధ్య కనిపించే ప్రేమ, భావోద్వేగాలు, సహజమైన హావభావాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పాత్రలకు తగ్గట్టుగా విజయ్, రష్మిక కనిపిస్తున్న తీరు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పాటలోని దృశ్యాల్లో పల్లెటూరి వాతావరణాన్ని సహజంగా చూపించే ప్రయత్నం కనిపిస్తోంది. పాత్రల దుస్తులు, పరిసరాలు, విజువల్స్ అన్నీ కథ జరిగే ప్రాంతానికి తగ్గట్టుగా ఉండటంతో పాటకు మరింత సహజత్వం వచ్చింది. 'ఏందయ్యా స్వామి' పాట విడుదలైన వెంటనే ప్రేక్షకుల నుంచి స్పందన మొదలైంది. ముఖ్యంగా పాటలోని జానపద శైలి, సంగీత కూర్పు, సాహిత్యం గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. విజయ్ దేవరకొండ--రష్మిక జోడీని మరోసారి తెరపై చూడబోతుండటంతో వారి అభిమానుల్లోనూ ఈ పాటపై ఆసక్తి కనిపిస్తోంది. గాయకుల ఆలాపన, సాహిత్యానికి అనుగుణంగా రూపొందించిన దృశ్యాలు పాటకు ప్రత్యేకమైన వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

# పుష్పలో ఆ రోల్ నేనే చేయాల్సింది: శివాజీ ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ నటుడు శివాజీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. అల్లు అర్జున్ హీరోగా వచ్చిన పుష్ప మూవీ గురించి ఆయన మాట్లాడారు. కోర్టు మూవీ హీరో నటించిన తెల్లకాగితం ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కు హాజరైన ఆయన పుష్ప సినిమా గురించి కామెంట్స్ చేశారు. ఆ మూవీలో కీలక పాత్రపై ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని పంచుకున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఎవరికి ఏ పాత్ర రాసిపెట్టి ఉంటే వాళ్లకే దక్కుతుందన్నారు. పుష్ప చిత్రంలో సునీల్ పోషించిన రోల్ మొదట తనకే వచ్చిందని శివాజీ వెల్లడించారు. మంగళ శీను పాత్ర నేను చేయాల్సిందని తెలిపారు. కానీ మనం ఎంత అనుకున్నా.. విధి ఒకటి రాసి పెట్టి ఉంటుందని శివాజీ అన్నారు. అది సునీల్ ఖాతాలోకి వెళ్లాలని రాసిపెట్టి ఉందన్నారు. అందుకే సునీల్ మంగళం శీనుగా మిమ్మల్ని అలరించాడని తెలిపారు. ఆ క్యారెక్టర్‌లో సునీల్ అద్భుతంగా నటించారని కొనియాడారు. అలా మంగళం శ్రీను పాత్ర వెనుక ఉన్న అసలు నిజాన్ని రివీల్ చేశారు. ఈ సందర్భంగా తెల్ల కాగితం సినిమాతో తనకున్న అనుబంధాన్ని శివాజీ గుర్తుచేసుకున్నారు. రాజమండ్రి నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ తన వద్దకు వచ్చిందన్నారు. ఈ కథ వినగానే విపరీతంగా నచ్చడంతో తానే స్వయంగా నిర్మించాలని కూడా భావించినట్లు చెప్పారు. ఒక చిన్న టౌన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మూవీ హీరో హర్ష్ రోషన్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవాలని కోరుకుంటున్నట్లు శివాజీ తెలిపారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512